News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :81 | ఖమ్మం | గురువారం, మే 9, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

రాజ్యసభలో నేనున్నా... లోక్ సభకు నా తమ్ముడిని పంపండి..!

ఆయన గెలుపు ఖాయమే.. భారీ మెజారిటీ కోసమే ప్రచారం

కేంద్ర మాజీ మంత్రి రేణుక చౌదరి వ్యాఖ్య

రేణుక అక్కను ఆదరించారు.. నాకూ అవకాశం ఇవ్వండన్న రామసహాయం

ఖమ్మం పౌరసమితి అధ్యక్షుడు డా. పులిపాటి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

సీకే న్యూస్ హైదరాబాద్ : "నేను రాజ్యసభ సభ్యురాలిగా ఉన్నా.. నా తమ్ముడు రామసహాయం రఘురామిరెడ్డిని లోక్ సభకు పంపించండి.. ఆయన పార్లమెంటులో అడుగు పెట్టడం ఖాయమే.. మెజారిటీ కోసమే మనందరి తాపత్రయం.." అని కేంద్ర మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి వ్యాఖ్యానించారు. రఘురామిరెడ్డిని ఎంపీగా గెలిపిస్తే జిల్లాలోని ముగ్గురు మంత్రుల సహాయ సహకారాలతో మేమిద్దరం జిల్లాను ప్రత్యేకంగా అభివృద్ధి చేసే గొప్ప అవకాశం కలుగుతుందని చెప్పారు. ఖమ్మం పౌరసమితి అధ్యక్షుడు డాక్టర్ పులిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో బుధవారం ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురామిరెడ్డికి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖమ్మం ఎంపీ స్థానంలో బిజెపి పోటీ చేయడం శోచనీయమన్నారు. ఆ మతతత్వ పార్టీని అరికట్టకపోతే దేశం ప్రమాదంలో పడుతుందన్నారు. తాజా ఎన్నికల్లో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్ణయిస్తుందని ఉద్ఘాటించారు. ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా రామసహాయం రఘురామిరెడ్డిని సోనియమ్మ ఆచితూచి ఎంపిక చేశారని తెలిపారు. వందలాది ఎకరాలను దానం చేసిన దాతృత్వం ఆ కుటుంబానికి సొంతమని కొనియాడారు. సురేందర్ రెడ్డి ఎంపీగా, ఎమ్మెల్యేగా పని చేసిన అనుభవం ఉన్న వ్యక్తి అని, ఆయన కుమారుడిగా మన ముందుకు వచ్చిన రఘురాం రెడ్డిని మనందరం ఆదరించి ఢిల్లీ సభకు పంపాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో ప్రధానిగా ఉన్న నరేంద్ర మోడీ హిందూ, ముస్లింల మధ్య చిచ్చు పెడుతున్నారని దుయ్యబట్టారు. ఇలాంటి పాలకుడు దేశాన్ని 10 సంవత్సరాలు పరిపాలించడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కలియుగం అంటే ఇదేనేమోనని ఎద్దేవా చేశారు. మళ్లీ బిజెపిని అధికారంలోకి తీసుకొస్తే అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చేస్తారని విమర్శించారు. తాజా ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీలు మన వెంట నడుస్తున్నాయని, కాంగ్రెస్ ను గెలిపించుకుంటే జిల్లాను నలుదిక్కులా అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. ఎన్నో

వివరాలు 2లో..

వచ్చే పదేళ్లు రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రి

- తనకు పదవులపై ఆశ లేదన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జూన్ 5న కాంగ్రెస్‌లో చేరుతారని వ్యాఖ్య
- కవిత తెలంగాణ పరువు తీస్తున్నారని విమర్శలు
- కేసీఆర్‌ను ఫుట్‌బాల్ ఆడుకుంటానన్న తలసాని ఆ తర్వాత గొర్రెలు, బర్రెలు, చేపలు తిన్నాడని ఎద్దేవా

సీకే న్యూస్ హైదరాబాద్ : రానున్న పదేళ్లు రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రిగా ఉంటారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. తనకు పదవులపై ఆశ లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జూన్ 5న కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారన్నారు. త్వరలో బీఆర్ఎస్ దుకాణం ఖాళీ అవుతుందని జోస్యం చెప్పారు. ఆరుగురు

వివరాలు 2లో..

చిరంజీవికి ఓటు అడిగే హక్కు లేదు

పోసాని కృష్ణమురళి ఘాటు విమర్శలు

- చిరంజీవి రాజకీయాలకు పనికిరాడని, అన్‌ఫిట్ అంటూ పోసాని సంచలన వ్యాఖ్యలు
- చిరంజీవి సినిమాలను బిజినెస్‌గా చూసినట్లే రాజకీయాలను బిజినెస్‌గానే చూస్తారంటూ వ్యాఖ్య
- ప్రజలకు వెన్నుపోటు పొడిచిన చిరంజీవికి ఓటు అడిగే హక్కు లేదన్న వైసీపీ నేత

వివరాలు 2లో..

బై మిస్టేక్‌లో రేవంత్ రెడ్డి సీఎం అయ్యిండు

సీకే న్యూస్ హైదరాబాద్ : బై మిస్టేక్‌లో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని.. ఆయన పార్టీ గుర్తు గాడిద గుడ్డు అని కేంద్రమంత్రి, బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. 'పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే రేవంత్ రెడ్డి బీజేపీపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నరు.

వివరాలు 2లో..

17న విదేశాలకు జగన్!

- 1 దాకా లండన్, స్విట్జర్లాండ్, ఫ్రాన్స్‌లో సీఎం దంపతుల పర్యటన
- సీబీఐ కోర్టు అనుమతి కోరిన సీఎం.. వివరాలు 2లో..
- ఈ నెల 6న పిటిషన్ దాఖలు
- కౌంటర్ వేయాలని దర్యాప్తు సంస్థకు న్యాయస్థానం ఆదేశం
- బుధవారం రోజంతా విశ్రాంతి తీసుకున్న జగన్!

మోదీ నుంచి నేను రెండు విషయాలు ఆదర్శంగా తీసుకుంటున్నా

- పీలేరు నియోజకవర్గం కలికిరిలో ఎన్డీయే సభ
- హాజరైన ప్రధాని మోదీ, నారా లోకేశ్
- ప్రపంచంలోనే మోదీ పవర్ ఫుల్ లీడర్ అని కొనియాడిన లోకేశ్
- మోదీ మాటలో ఒక దమ్ముంది, మోదీ నడకలో ఒక ధైర్యం ఉంది అంటూ వ్యాఖ్యలు

వివరాలు 2లో..

హైదరాబాద్ నుంచి పరిశ్రమలు వెళ్లిపోయే... ఐటీ ఇండస్ట్రీ దెబ్బతినే పరిస్థితి నెలకొంది

- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఐదు నెల్లలో రాష్ట్రం ఆగమైందన్న కేసీఆర్
- ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి కేవలం ఉచిత బస్సు పథకం మాత్రమే నెరవేర్చిందన్న కేసీఆర్
- మల్లన్నసాగర్ నుంచి నీళ్లు వస్తే నర్సాపూర్ బంగారు తునక అవుతుందన్న మాజీ సీఎం

వివరాలు 2లో..

అదాని, అంబానీ జపం బంద్..

ఎన్నికల నోటిఫికేషన్ రాగానే కాంగ్రెస్ తీరు మారింది

ఎందుకు విమర్శిస్తలేరో వాళ్లే జవాబు చెప్పాలె

ట్రిపుల్ ఆర్ సినిమా కలెక్షన్లను దాటిన డబుల్ ఆర్ అవినీతి

తెలంగాణను లూటీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

అవినీతిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటే

గతంలో ఓటుకు నోటు కేసును తొక్కిపెట్టిన బీఆర్ఎస్ సర్కారు

కాళేశ్వరం అవినీతిపై యాక్షన్ లోకి దిగని కాంగ్రెస్ ప్రభుత్వం

బడుగుల రిజర్వేషన్లన్నీ ముస్లింలకే ఇచ్చేందుకు కాంగ్రెస్ కుట్ర

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెలంగాణలో సాఫ్ చేద్దాం

వివరాలు 2లో..

రైతులెవరూ అధైర్యపడొద్దు.. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొంటుంది

సీకే న్యూస్ హైదరాబాద్ : అకాలవర్షాలతో నష్టపోయిన రైతులెవరూ అధైర్యపడొద్దన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. తడిసిన ధాన్యాన్ని కూడా MSP కి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఇది అత్యవసర పరిస్థితిగా భావిస్తున్నామన్నారు ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఇప్పటికే కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. నష్టాన్ని ప్రభుత్వమే భరిస్తుందన్నారు. కొన్నిచోట్ల మిల్లర్లు తరుగు ఎక్కువ తీస్తున్నారన్న సమాచారం తన దృష్టికి వచ్చిందని చెప్పారు. చివరి గింజ వరకు ఎంత నష్టమైనా ప్రభుత్వమే MSPకి కొనుగోలు చేస్తుందన్నారు. తాగునీటి కోసం 2.25 TMCల నీటిని కర్ణాటక నుంచి తెలంగాణకు నారాయణపూర్ జలాశయానికి తీసుకొస్తున్నామన్నారు ఉత్తమ్. మేడిగడ్డ డ్యామ్ పై ఎన్డీఎస్ఏ రిపోర్టు అడిగామన్నారు ఉత్తమ్.. మధ్యంతర నివేదిక ఇచ్చారని చెప్పారు, 2019 నుంచే డ్యామేజ్ అయిందని చెప్పారు. గత ప్రభుత్వం తప్పిదం ఉందని చెప్పారన్నారు. డ్యామ్ ల భవిష్యత్ గురించి గ్యారంటీ ఇవ్వలేమని చెప్పారు ఉత్తమ్. డ్యామ్ ల భవిష్యత్తు గురించి గ్యారంటీ ఇవ్వలేము అని చెప్పారు. గోదావరి పైనున్న అన్ని డ్యామ్లలో

వివరాలు 2లో..

అదాని, అంబానీ జపం బంద్..

ఎన్నికల నోటిఫికేషన్ రాగానే కాంగ్రెస్ తీరు మారింది

ఎన్నికల నోటిఫికేషన్ కన్నా ముందు అదాని, అంబానీ జపం చేసిన కాంగ్రెస్ నేతలు సడన్ గా బంద్ చేశారని, దాని వెనుక ఏం జరిగిందో వారే సమాధానం చెప్పాలని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశ్నించారు. ఎన్ని టెంపోల్లో డబ్బులు నింపుకొని పోయారు..? రాత్రికి రాత్రి ఎంత ముట్టజెప్పారు..? ఎందుకు అంబానీ, అదానిని తిట్టడం లేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటేనని, ఒకరిని ఒకరు కాపాడుకుంటారని మోదీ అన్నారు. రాష్ట్రంలో డబుల్ ఆర్ ట్యాక్స్ భారీ మొత్తంలఓ వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఒక ఆర్ ఇక్కడ కలెక్షన్ చేస్తుందని, మరో ఆర్ ఢిల్లీలో ఉండి తీసుకుంటుందని విమర్శించారు. వీళ్ల కలెక్షన్ కొద్ది రోజుల్లోనే ట్రిపుల్ ఆర్ సినిమా కలెక్షన్ ను దాటేసిందని అన్నారు. ఇవాళ వేములవాడలో ప్రధాన మంత్రి రాజరాజేశ్వరస్వామిని దర్శించుకొని కోడె మొక్కును తీర్చుకున్నారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నన్ని రోజులూ ఓటుకు నోటు కేసును తొక్కిపెట్టిందని, అధికారంలోకి రాకముందు కాళేశ్వరం అవినీతిపై హడావిడి చేసిన కాంగ్రెస్.. ఇప్పుడు ఆ కేసులో యాక్షన్ లోకి దిగడం లేదని అన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు అవినీతి మయమైన కుటుంబ పార్టీలని మోదీ ఫైర్ అయ్యారు. తెలంగాణ డబుల్ ఆర్ నుంచి విముక్తి కావాల్సి ఉందని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ ను సాఫ్ చేస్తామని అన్నారు. హైదరాబాద్ లో ఈ రెండు పార్టీలు ఎంఐఎంను గెలిపించేందుకు ప్రయత్నిస్తున్నాయని, ఎంఐఎంకు మొదటి సారిగా బీజేపీ అభ్యర్థిని చూసి భయపడుతోందన్నారు. బీజేపీ జాతీయ వాద మూలాలున్న పార్టీ అని, బీజేపీ నినాదం నేషన్ ఫస్ట్ అని, బీఆరెఎస్, కాంగ్రెస్ స్లోగన్ ఫ్యామిలీ ఫస్ట్ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లపై గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తోందని, ఆ పార్టీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లన్నీముస్లింలకే ఇస్తుందని చెప్పారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని బీజేపీ గౌరవిస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. అయోధ్యలో రామమందిరం నిర్మించడం కాంగ్రెస్ పార్టీకి ఇష్టం లేదన్నారు. అయినా ఓ దీక్షతో రామమందిరాన్ని నిర్మించామని, భవ్యమైన రామమందిరానికి తలుపులను అందించిన ఘనత తెలంగాణకే దక్కిందని చెప్పారు. ఈ దేశంలోని ప్రతి పౌరుడు అయోధ్యలోని రామ మందిరాన్ని దర్శించుకోవాలని కోరారు.

పీవీని అవమానించిన కాంగ్రెస్

కాంగ్రెస్ పార్టీ ఓ గొప్ప రాజనీతిజ్ఞుడు, ఆర్థిక వేత్త అయిన మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావును అవమానించింది. ఆయన పార్థివ దేహాన్ని పార్టీ ఆఫీసులోకి తీసుకురానివ్వలేదని, బయటికి నెట్టేసిందని విమర్శించారు. పీవీకి భారత రత్న ఇచ్చి గౌరవించిన ఘనత ఎన్డీఏ సర్కారుకే దక్కిందని చెప్పారు. నిన్న తాను హైదరాబాద్ లో పీవీ కుటుంబ సభ్యులను కలుసుకున్నానని, ఆయన జ్ఞాపకాలను వారు వివరించారని, పీవీ కుటుంబంలోని మూడు తరాలతో ముచ్చటించే భాగ్యం తనకు దక్కిందని అన్నారు. వారు అనేక అనుభవాలను తనతో పంచుకున్నారని చెప్పారు.

రాజ్యసభలో నేనున్నా.. లోక్ సభకు నా తమ్ముడిని పంపండి!

- మొదటి పేజీ తరువాయి

ఏళ్లుగా తనను ఆదరిస్తున్న జిల్లా ప్రజలు ఈసారి నా తమ్ముడు రఘురామిరెడ్డి ని గెలిపించి లోక్ సభకు పంపాలని ఆమె పిలుపునిచ్చారు.

నామా గెలిస్తే కేంద్రమంత్రి ఎలా అవుతారో..?

ఖమ్మం ఎంపీ స్థానంలో బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి నామ నాగేశ్వరరావు గెలిస్తే కేంద్ర మంత్రి ఎలా అవుతారో రాష్ట్ర ప్రజలకు కేసిఆర్ స్పష్టత ఇవ్వాలని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి ప్రశ్నించారు. ఈ మాటల వెనుక ఆ రెండు పార్టీల మధ్య కొనసాగుతున్న రహస్య ఒప్పందం ప్రజలకు తెలిసిపోతుందని పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ శ్రీరాముడిని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తుందన్నారు. మన భద్రాద్రి రామయ్యను మరిచిన మోడీ కి ఈసారి ఎన్నికల్లో ఆ రాముడే బుద్ధి చెబుతాడని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వ పాలనలో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినా కూడా పెట్రోల్, డీజిల్ ధరలు మాత్రం ఆకాశాన్ని చూస్తున్నాయని విమర్శించారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న ప్రధాని మోడీ 10 ఏళ్ల పాటు ఆ వాగ్దానాన్ని మరిచిపోయారని దుయ్యబట్టారు. రైల్వే స్టేషన్లు, ఎయిర్పోర్టులను ఇంకా మరెన్నో ప్రభుత్వ రంగ సంస్థలను అదాని, అంబానీలకు కట్టబెట్టడం ఒక్కటే మోడీ ముందున్న ఎజెండా అని విమర్శించారు. సీబీఐ వంటి స్వతంత్ర సంస్థలను కూడా మోడీ విచ్చలవిడిగా వాడుకున్నారని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి దేశాన్ని ప్రమాదంలో పడకుండా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఖమ్మం ఎంపీగా రేణుక అక్కకు చాలా అవకాశాలు ఈ జిల్లా ప్రజలు ఇచ్చారని, ఈసారి ఆ అవకాశాన్ని తనకు ఇవ్వాలని రఘురామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. రేణుక చాలా అగ్రెసివ్ నాయకురాలని, ఆమె దగ్గర తాను క్లాసులు తీసుకుంటానని చెబుతూ నవ్వులు పండించారు.

ఆ టెంపుల్ లో ఆ కుటుంబం పేరిటే తొలి అర్చన..

కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి స్థానికుడు కాదు అని ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని ఖమ్మం పౌర సమితి అధ్యక్షుడు డాక్టర్ పులిపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో రఘురామిరెడ్డి తండ్రి గారైన సురేందర్ రెడ్డి పేరిట ప్రతిరోజు తొలి అర్చన జరుగుతుందని స్పష్టం చేశారు. ఆయన స్థానికుడు కాకపోతే ఆ దేవాలయంలో ప్రతిరోజు అర్చన ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. ఆ దేవాలయ వ్యవస్థాపకులు సురేందర్ రెడ్డి అని తెలిపారు. ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి పక్కా లోకల్ అని ఉద్ఘాటించారు. పొంగులేటి శ్రీనన్న ఎంపీగా కొనసాగిన ఐదేళ్లలో 50 ఏళ్ల మన్నన పొందారని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా మిగిలిపోయారని పులిపాటి కొనియాడారు. అలాంటి సౌమ్యత కలిగిన వ్యక్తి రఘురామిరెడ్డిని కుల, మత, వర్గ, వర్ణాలకు అతీతంగా ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రామ సహాయం కుటుంబం యావత్తు నిరుపేదలకు దానధర్మాలు చేయడంలోనే నిమగ్నమయ్యారని తెలిపారు. ఆస్తులను విద్యాలయాలకు దానం చేసిన గొప్ప దాతృత్వం కలిగిన కుటుంబం నుంచి వచ్చిన రఘురాం రెడ్డికి ఎంపీగా పట్టం కట్టడంలో ప్రతి ఒక్కరు నిబద్ధతతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.

పులిపాటి నాకు మూడు దశాబ్దాల సహచరుడు..

డాక్టర్ పులిపాటి ప్రసాద్ తనకు మూడు దశాబ్దాల సహచరుడని రైతు సంఘం రాష్ట్ర నాయకుడు నలమల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచి తాము రాజకీయాల్లో కొనసాగుతూ వచ్చామన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ప్రాధాన్యత దక్కకపోయినప్పటికీ పులిపాటి ఖమ్మంలో పులిలా బతికాడని కొనియాడారు. ప్రతి మనిషికీ ఒకే జన్మ ఉంటుందని, ఆ జన్మను సార్థకం చేసుకోవడంలోనే వారి గొప్పదనం దాగి ఉంటుందని తెలిపారు. పులిపాటి ప్రసాద్ ప్రధానమంత్రితో సైతం అవార్డులను పొందిన ఘన చరిత్రను కలిగి ఉన్నారని పేర్కొన్నారు. అలాంటి వ్యక్తి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రఘురాంరెడ్డి గెలుపు కోసం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం గొప్ప పరిణామని తెలిపారు. రఘురాం రెడ్డి నాన్ లోకల్ అంటూ చేస్తున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని, ఆయన పక్కా లోకల్ అని పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఇచ్చినట్లే ఎంపీ అభ్యర్థి రామ సహాయానికి కూడా భారీ మెజార్టీని అందించి కాంగ్రెస్ కు, ఆ పార్టీ అధినేత్రి సోనియమ్మకు కానుక ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, కమ్మజన సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఇ రామారావు, ప్రముఖ న్యాయవాది నిరంజన్ రెడ్డి, జహీర్ అలీ, బేబీ స్వర్ణకుమారి తో పాటు ఖమ్మంలోని ప్రముఖ వైద్యులు, న్యాయవాదులు, వ్యాపారులు సుమారు 6 వందల మంది ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ సమ్మేళన ఏర్పాట్లను ఖమ్మం పౌర సమితి ఆహ్వాన కమిటీ సభ్యులు నిర్వహించగా, భారీ జన సందోహంతో సభ సక్సెస్ అయినందున డాక్టర్ పులిపాటి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

రైతులెవరూ అధైర్యపడొద్దు.. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొంటుంది

- మొదటి పేజీ తరువాయి

నీటిని తీసేయ్యమని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చెప్పిందన్నారు ఉత్తమ్. వారం పది రోజుల్లో పూర్తి నివేదిక వస్తుందని చెప్పారు. రైతులకు ఏ విధమైన నష్టమైనా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. బీఆర్ఎస్, బిజెపి ల ఒప్పందం స్పష్టంగా కనిపిస్తుందన్న ఉత్తమ్.. బీఆర్ ఎస్ ప్రభుత్వం లో పోలింగ్ బూత్ లో ఉన్నప్పుడు కూడా రైతు బంధు పడిందని చెప్పారు. అప్పుడు బిజెపి ఎందుకు ఆపలేదని ప్రశ్నించారు ఉత్తమ్.విద్యుత్ విషయంలో కేసీఆర్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు ఉత్తమ్. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారని తెలిపారు. కొనుగోలు విషయంలో ఎక్కడ ఆలస్యం కాలేదన్న ఉత్తమ్.. ధాన్యం ఎప్పుడు వస్తే అప్పుడు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ప్రధాని, అదానీకి ఉన్న సంబంధం ఏంటో మోడీ చెప్పాలని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డి పై మోదీ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నా ఉత్తమ్.

17న విదేశాలకు జగన్!

ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ 13వ తేదీన ముగియనున్న నేపథ్యంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి విదేశీ పర్యటన ప్రణాళిక బయటకు రావడం చర్చనీయాంశంగా మారింది. ఆయన అక్రమాస్తుల కేసులకు సంబంధించిన బెయిల్ షరతుల్లో సీబీఐ కోర్టు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లరాదన్న నిషేధం ఉంది. ఈ నేపథ్యంలోనే ఈ నెల 17 నుంచి జూన్ 1 వరకు విదేశాలకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ జగన్ ఈ నెల 6న జగన్ నాంపల్లి సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఆ కోర్టు ప్రధాన న్యాయాధికారి టి.రఘురాం విచారణ చేపట్టారు. జగన్ తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. కుటుంబ పర్యటన నిమిత్తం ఇంగ్లండ్ (లండన్), స్విట్జర్లాండ్, ఫ్రాన్స్ తదితర దేశాలకు వెళ్లేందుకు అనుమతివ్వాలని.. దేశం విడిచి వెళ్లరాదన్న బెయిల్ షరతులు సడలించాలని కోరారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐని ఆదేశిస్తూ విచారణను గురువారానికి వాయిదా వేశారు.

నిరుడు గ్రీన్‌సిగ్నల్

గత ఏడాది సెప్టెంబరు 2న జగన్ దంపతుల లండన్ పర్యటనకు సీబీఐ అభ్యంతరం చెప్పలేదు. ఇప్పుడు కూడా దర్యాప్తు సంస్థ నుంచి అడ్డంకులూ ఉండే అవకాశం లేదని వైసీపీ వర్గాలు పేర్కొంటున్నాయి. గతంలో లండన్ పర్యటనకు జగన్ వెళ్లినప్పుడే .. స్కిల్ డెవల్‌పమెంట్ కేసులో మాజీ సీఎం చంద్రబాబును సీఐడీ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఆయన అరెస్టు తాను విదేశాల్లో ఉన్నప్పుడు జరిగిందంటూ జగన్ చేసిన వ్యాఖ్యలు అప్పట్లో దుమారాన్ని రేపాయి. ముఖ్యమంత్రికి సమాచారం ఇవ్వకుండా ప్రతిపక్ష నేతను సీఐడీ అరెస్టు చేయగలదా అనే విమర్శలు వచ్చాయి. 13వ తేదీ తర్వాత ఇంకో మూడు దశల్లో దేశవ్యాప్తంగా పోలింగ్ జరుగనుంది. జూన్ 4న ఫలితాలు వెలువడతాయి. అంటే మన రాష్ట్ర ప్రజలు మూడు వారాలు ఎదురుచూడాల్సిన తరుణంలో జగన్ దంపతులు మళ్లీ లండన్‌కు వెళ్తుండడంతో.. అంతా ప్రశాంతంగా ఉంటుందా లేదంటే అనూహ్య పరిణామాలేమైనా చోటు చేసుకుంటాయా అని చర్చ నడుస్తోంది. కాగా, రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం తుది దశకు చేరిన సమయంలో సీఎం జగన్ బుధవారం పూర్తిగా విశ్రాం తి తీసుకోవడం రాజకీయ వర్గాలను విస్మయానికి గురిచేసిం ది. బుధవారమంతా ఆయన తాడేపల్లి ప్యాలెస్ వదిలి బయటకు రాలేదు. దీని మర్మమేంటో వైసీపీ, నేతలు, శ్రేణులకు అంతుపట్టలేదు.

ఎల్లుండి కడపకు రాహుల్..!

ఈ నెల 11న కడపకు ఏఐసీసీ ముఖ్యనేత రాహుల్ గాంధీ రానున్నారు. కడప లోక్‌సభ అభ్యర్థి వైఎస్ షర్మిలను గెలిపించాలని ఆయన కోరనున్నారు. వాస్తవానికి 7న రాహుల్ కడపకు వస్తారని పార్టీ నేతలు ఆశించారు. అయితే షెడ్యూల్‌లో మార్పు కారణంగా 11వ తేదీన మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంట వరకూ కడప సభలో రాహుల్ పాల్గొననున్నారు.

వచ్చే పదేళ్లు రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రి

- మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు తనను సంప్రదించారని తెలిపారు. డీలిమిటేషన్ తర్వాత తెలంగాణలో 154 అసెంబ్లీ సీట్లు అవుతాయని... ఇందులో 125 కాంగ్రెస్ గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మద్యం కేసులో ఇరుక్కొని తెలంగాణ పరువు తీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కవితను చూస్తే నవ్వు వస్తోందన్నారు. కవిత బతుకమ్మ చుట్టూ తిరుగుతుందనుకున్నామని... కానీ బతుకమ్మలో బ్రాండీ బాటిల్ పెట్టుకొని తిరుగుతుందని గుర్తించలేకపోయామని ఎద్దేవా చేశారు.

తలసాని శ్రీనివాస్ యాదవ్ కంటే శంకరమ్మకి తెలివి ఎక్కువ ఉందని, అయినప్పటికీ తలసాని మంత్రి ఎలా అవుతాడని ప్రశ్నించారు. కేసీఆర్‌ని ఫుట్‌బాల్ ఆడుకుంటానన్న తలసాని... తర్వాత మంత్రి అయ్యి గొర్రెలు, బర్రెలు, చేపలు తిన్నాడని వ్యంగ్యంగా అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో క్యాంప్ పెట్టినప్పుడు మూడు రాత్రులు తాను కనీసం గది నుంచి కాలు బయట పెట్టలేదన్నారు. కొందరు డిల్లీ వెళ్లి పైరవీలు చేసుకున్నారన్నారు. కానీ తాను మాత్రం ఎక్కడికీ వెళ్ళలేదన్నారు.

హర్యానా, పంజాబ్ రైతుల బాటలో నడవండి

పసుపు బోర్డు కోసం ఆర్మూర్ రైతులు హర్యానా, పంజాబ్ రైతుల బాటలో నడవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆర్మూర్‌లో నిర్వహించిన రోడ్డుషోలో సీఎం మాట్లాడుతూ... పంజాబ్, హర్యానా రైతులు ప్రధాని మోదీ మెడలు వంచి నల్లచట్టాలు రద్దు చేయించారన్నారు. నిజామాబాద్ ఎంపీగా పోటీ చేసినప్పుడు ఇచ్చిన హామీలను కవిత గెలిచాక మరిచారని విమర్శించారు. ఆ తర్వాత అర్వింద్ కూడా పసుపు బోర్డు తెస్తానని చెప్పి మోసం చేశారని మండిపడ్డారు. 2019లో రాజ్‌నాథ్ సింగ్‌ను తీసుకువచ్చి పసుపుబోర్డుపై ప్రకటన చేయించారని, ఇప్పుడు మోదీని తీసుకువచ్చి అదే మాట చెప్పిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తరాది రాష్ట్రాల్లోనూ ఇలాగే ఇచ్చిన హామీలను జాప్యం చేస్తారా? అని నిలదీశారు. జీవన్ రెడ్డిని ఎంపీగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారని హామీ ఇచ్చారు. చక్కెర కర్మాగారం తెరిపించేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందన్నారు. రూ.42 కోట్ల బకాయిలు చెల్లించేందుకు నిధులు విడుదల చేసినట్లు చెప్పారు.

చిరంజీవికి ఓటు అడిగే హక్కు లేదు

:మెగాస్టార్ చిరంజీవిపై వైసీపీ నేత పోసాని కృష్ణమురళి సంచలన వ్యాఖ్యలు చేశారు. చిరంజీవి సినిమాలను బిజినెస్‌గా చూసినట్లే రాజకీయాలను బిజినెస్‌గా చూస్తారని అన్నారు. ఆయన రాజకీయాలకు పనికిరాడని, అన్‌ఫిట్ అంటూ ఘాటు విమర్శలు చేశారు. ప్రజారాజ్యం పార్టీని పెట్టి 18 మంది ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో అడుగుపెట్టిన చిరంజీవి ఏనాడు ప్రజా సమస్యలపై ఎమ్మెల్యేలతో సమావేశాలను పెట్టలేదని దుయ్యబట్టారు. కొన్ని రోజులకే పార్టీని కాంగ్రెస్‌లో కలిపేసి కేంద్రమంత్రి అయ్యాడని దుయ్యబట్టారు. కాపు సోదరులు ఎంతో మంది చిరంజీవిని నమ్ముకుని వెంట ఉంటే మోసం చేశారని ఆరోపించారు. ప్రజలకు వెన్నుపోటు పొడిచిన చిరంజీవికి ఓటు అడిగే హక్కు లేదన్నారు. తమ్ముడు పవన్ కల్యాణ్ కు ఓటేయ్యాలని ఎలా అడుగుతారని ప్రశ్నించారు. రాజకీయాల పట్ల చిత్తశుద్ధి, నిబద్ధత ఆయనలో లేవన్నారు.

చంద్రబాబు భార్యగా రాలేదు.. మహిళగా ఇక్కడకు వచ్చా

- మొదటి పేజీ తరువాయి

పెన్ పవర్ డెస్క్; వైసీపీ ఐదేళ్ల పాలనలో గంజాయి, మద్యంతో ఆంధ్రప్రదేశ్ పూర్తిగా నాశనమైం దని, మహిళలకు భద్రత లేదని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు భార్య నారా భువనేశ్వరి వ్యాఖ్యానించారు. చంద్రబాబు పరిపాలనలోనే రాష్ట్రంలో మహిళలకు రక్షణ దొరుకుతుందన్నారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలోని రామకుప్పంలో తెలుగుదేశం తరఫున భువనేశ్వరి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలనుద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న దుర్మార్గ పాలనను గద్దె దించేందుకు మహిళలంతా బయటకొచ్చి పోరాడాలని భువనేశ్వరి పిలుపునిచ్చారు. బయటకొచ్చి పోరాడేందుకు మహిళలు భయపడకూడదని ధైర్యం చెప్పారు.తన భర్త చంద్రబాబు జైలులో ఉన్నప్పుడు యాభై రోజులకుపైగా మహిళలంతా బయటకొచ్చి పోరాడిన ఫలితంగానే ఆయన జైలు నుంచి విడుదలయ్యారని భువనేశ్వరి గుర్తు చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో చిత్తూరు జిల్లాలో ఒక వ్యక్తి ఆరేళ్ల బాలికపై అత్యాచారం చేశాడని, ఆ వ్యక్తిని వెంటనే తన దగ్గరకు తీసుకురావాలని పోలీసు శాఖను ఆదేశించారని భువనేశ్వరి తెలిపారు. అయితే అతడు భయపడి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని భువనేశ్వరి గుర్తు చేశారు. మహిళలు, చిన్నారులకు చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రక్షణ ఉంటుందని ఆమె తెలిపారు. తానిక్కడకు చంద్రబాబు భార్యగా రాలేదని, ఒక మహిళగానే వచ్చానని చెప్పారు.

బై మిస్టేక్‌లో రేవంత్ రెడ్డి సీఎం అయ్యిండు

- మొదటి పేజీ తరువాయి

గాడిద అసలు గుడ్డు పెట్టదు కానీ సీఎం రేవంత్ రెడ్డి పెట్టించారు. రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ ఇచ్చిన రిజర్వేషన్లను ఎవరూ తొలగించలేరు. అలాంటి ఆలోచన అసలు బీజేపీకి లేదదు. ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు కాంగ్రెస్ తప్పుడు ఆరోపణలు చేస్తోంది' అని కిషన్?అన్నారు.

మోదీ నుంచి నేను రెండు విషయాలు ఆదర్శంగా తీసుకుంటున్నా

అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరిలో నిర్వహించిన ఎన్డీయే సభకు ప్రధాని నరేంద్ర మోదీతో పాటు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కూడా హాజరయ్యారు. సీమ దద్దరిల్లింది... రాయలసీమగడ్డపై అడుగుపెట్టిన విశ్వ జీత్ నరేంద్ర మోదీ గారికి నమస్కారం అంటూ లోకేశ్ ప్రసంగం ప్రారంభించారు.

"రత్నాల సీమ.. రాయలసీమ! పౌరుషాల సీమ... రాయలసీమ!. రాయలసీమకు నీరు ఇస్తే ఇక్కడి రైతులు బంగారం పండిస్తారు. నాడు నందమూరి తారకరామారావు కరవు సీమ రాయలసీమకు తెలుగు గంగను తీసుకువచ్చి సిరులు పండించారు.

ప్రపంచంలోనే పవర్ ఫుల్ లీడర్ మన నమో... నరేంద్ర మోదీ గారు. కేంద్రంలో సుస్థిర ప్రభుత్వం ఉండాలి. దేశం అభివృద్ధి చెందాలంటే ఒక పవర్ ఉన్న నాయకుడు ఉండాలి. గత పదేళ్లలో దేశం ఎంత అభివృద్ధి చెందిందో మనం చూశాం. మోదీ మాటలో ఒక దమ్ముంది, మోదీ నడకలో ఒక ధైర్యం ఉంది. మోదీ అంటే ఇవాళ దేశానికి ఒక భరోసా. మోదీ అంటే హండ్రెడ్ పర్సెంట్ మేడిన్ ఇండియా.

మోదీ గారి నుంచి నేను రెండు విషయాలు ఆదర్శంగా తీసుకుంటున్నా. మొదటిది.. కన్నతల్లి హీరాబెన్ గారిని ఆయన గౌరవించే విధానం! రెండోది... భారతదేశం అంటే భక్తి! భారతదేశం అందించిన అత్యున్నత నేతల్లో మోదీ ఒకరు. ఆయనకు సంపద సృష్టించడం తెలుసు... సంక్షేమం-అభివృద్ధిని సమతుల్యతతో ముందుకు తీసుకెళ్లి భారతీయుడు తలెత్తుకుని నిలబడేలా చేసిన వ్యక్తి నరేంద్ర మోదీ.

రాబోయే పదేళ్లలో మోదీ నాయకత్వంలో భారత్ ఒక సూపర్ పవర్ కావడం ఖాయం. ఇవాళ భారతీయులు విదేశాలకు వెళితే నరేంద్ర మోదీ పేరు చెబితే వాళ్లకు విశేష గౌరవం లభిస్తోంది. వికసిత భారత్... నరేంద్ర మోదీ కల. వికసిత రాయలసీమ... చంద్రబాబు, పవనన్న కల.

2014లో రాష్ట్ర విభజన జరిగింది. ఆనాడు కట్టుబట్టలతో మనల్ని గెంటేశారు. ఆనాడు చంద్రబాబుకు ఉన్న అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం దిశగా నడిపించారు. 2014 నుంచి 2019 మధ్య రాయలసీమను కూడా అభివృద్ధి బాటలో నిలిపాం. కొంతమంది ఫ్యాక్షన్ నాయకులు రాయలసీమలో రక్తం పారిస్తే, చంద్రబాబు నీళ్లు పారించారు. టీడీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో రూ.12 వేల కోట్లతో రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేశాం. ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందించే ప్రాజెక్టు ప్రారంభించాం. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు ఫాక్స్ కాన్, సెల్ కాన్, కార్బన్, డిక్సన్, జోహో, టీసీఎల్ వంటి అనేక పరిశ్రమలు తీసుకువచ్చాం" అని లోకేశ్ వివరించారు.

సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో ఉత్తుత్తి సేవలు.

- రోగుల పట్ల కానరాని కారుణ్యం.
- యాజమాన్య ప్రకటనలు ప్రగల్భాలకే పరిమితం.
- ఉత్పత్తి మీద ఉన్న దృష్టి సంక్షేమం పట్ల చూపని యాజమాన్యం.
- ఏఐటీయూసీ.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మే 08,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియూసి నాయకత్వం సింగరేణి ప్రాధాన ఆసుపత్రిని సందర్శించారు వారి దృష్టికి కొన్ని సమస్యలు వచ్చాయి. సింగరేణి ప్రధాని ఆసుపత్రిలో రోగుల సేవలు రోజు రోజుకు క్షీణిస్తున్నాయి. యాజమాన్యం సంక్షేమానికి పెద్దపీట వేసామని ప్రకటనలు గుప్పిస్తుందే తప్ప ఎక్కడ పట్టి వెతికిన కానీ కార్మికుల పట్ల రోగులపట్ల కానరాని సంక్షేమం. కార్మికులు తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఎండనక వాననక అహర్నిశలు కష్టించి తమ రక్తాన్ని చెమటగా మార్చి సింగరేణికి లాభాల సిరులు కురిపిస్తుంటే యాజమాన్యం కార్మికుల సంక్షేమాన్ని ప్రకటనలకే పరిమితం చేసి కార్మికుల ఆరోగ్యం పట్ల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం చూపుతుంది. కార్మికుడు ఆరోగ్యంగా ఉంటేనే ఉత్పత్తి సాధ్యం అనేది తెలుసుకోవాల్సిన అవసరం యాజమాన్యానికి ఎంతైనా ఉంది. సింగరేణి ప్రధాని ఆసుపత్రిలో రోగులకు సరైన వైద్యం మరియు సౌకర్యాలు అందక నానయాతన పడుతున్నారని క్యాజువాలిటీలో అత్యవసర చికిత్స కోసం అడ్మిట్ అయ్యే రోగులకు వారు వచ్చిన వాహనం నుండి దిగి డాక్టర్ వద్దకు వెళ్లడానికి కనీసం స్ట్రేచర్, వీల్ చైర్ సౌకర్యం కల్పించడం లేదని క్యాజువాలిటీ అడ్మిట్ అయిన రోగులు, కాలకృత్యాలు లేబరేటరీ శాంపిల్స్ ఇవ్వడానికి స్వీపర్ కూడా అందుబాటులో లేకుండా ఉంది. తాజాగా ఒక రోగి మూత్ర పరీక్ష కొరకు శాంపిల్ తీయడానికి స్వీపర్ లేక రోగి యొక్క అటెండర్ తోనే స్వయంగా మూత్రం సేకరించిన శాంపిల్ను పరీక్ష నిమిత్తం పంపడం ప్రధానాస్పత్రి నిర్వహణ తీరు ఎంత బాగుందో యాజమాన్యం తెలియజేయాలని సింగరేణి కాలేజ్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి సెంట్రల్ సెక్రెటరీ వంగా వెంకట్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు అంతేకాక ఓపి లో పేషెంట్స్ చికిత్స కొరకై వచ్చి గంటల తరబడి క్యూలో మందులు తీసుకోవాల్సి వస్తుంది. సరైన సంఖ్యలో ఫార్మసిస్టులు లేక క్యూలో రోగులు నిల్చోలేక ఇబ్బందులు పడుతున్నారు. ఎండాకాలంలో ఓపిలో రోగులు త్రాగడానికి మంచినీటి సదుపాయం కూడా లేదు. ఆసుపత్రిలో కోతుల కుక్కల సంచారం బజార్లు తలపిస్తుంది. ఇకపోతే ఐఎంఈ పి ఎం ఈ లకు అన్ని ఏరియాల నుండి కార్మికులు ఫిట్నెస్ కోసం వస్తుంటారు. వారికి ఇక్కడ చుక్కలు కనపడుతున్నాయి, ఇక్కడ సరైన రిపోర్ట్స్ రాక వారిని వారాల తరబడి తిప్పుతూ అవసరం లేకుండా నిమ్స్ మరియు ఇతర కార్పొరేట్ ఆసుపత్రులకు పంపి నరకం చూపిస్తున్నారు. రోగాలు లేని వారికి రోగాలు ఉన్నాయని తిప్పుతున్నారు. రోగుల బాత్రూమ్స్ యూరినల్స్ పడకలు ఎంతో అపరిశుభ్రంగా ఉండి వాటిని వాడలేని విధంగా తయారయ్యాయి. రిఫరల్ ద్వారా కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లిన రోగులకు అక్కడి డాక్టర్లు రాసిన మందులు ఇక్కడ ఇవ్వరు వాటి స్థానంలో సబ్సిట్యూట్ మందులు ఇస్తారు అవి సరిగా పనిచేయక రోగులు ఇబ్బందులు పడుతున్నారు, అవి కూడా నాణ్యతలేని ఎల్వన్లో కొనుగోలు చేసిన మందులు. అదేవిధంగా అంబులెన్సులు అందుబాటులో ఉండవు, ఒక్కో దాంట్లో ఇద్దర్ని పంపుతున్నారు, ఉన్నవాటికి ఏసీ సౌకర్యం లేక రోగులు అవస్థలు పడుతున్నారు. పర్మనెంట్ డాక్టర్ల స్థానంలో కాంట్రాక్ట్ డాక్టర్లు పనిచేస్తున్నారు వారు రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇన్ని దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ప్రధానాస్పత్రి కార్మికులకు వారి కుటుంబాలకు రిటైర్డ్ ఉద్యోగస్తులకు ఏం భరోసా ఇస్తుందని వంగా వెంకట్ యాజమాన్యాన్ని ప్రశ్నించారు వేలకోట్ల రూపాయలు లాభాలు కూడపెడుతున్న కార్మికులకు ఆసుపత్రిలో సరైన వైద్యం అందించాలని మరియు పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించాలని ఆయన యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో సేవలను మెరుగు పరచకపోతే తొందర్లోనే ఒక ప్రణాళికను రూపొందించి పెద్ద ఎత్తున అన్ని ఏరియాలో ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఆసుపత్రిని సందర్శించిన వారిలో కొత్తగూడెం ఏరియా సెక్రటరీ వి మల్లికార్జునరావు శ్రీనివాస్ క్రిస్టఫర్ తోటరాజు లక్ష్మీనారాయణ రత్నం శాంతి కుమార్ తదితరులు ఉన్నారు.

"ఓరుగంటి" నేతృత్వంలో ముమ్మరమైన కాంగ్రెస్ ప్రచారం"

- "తుమ్మచెరువు వేదికగా కరపత్రాలు- గోడపత్రికలు పంపిణీ"

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మే 08,
మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అదేశాలమేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదేం వీరయ్య మరియు స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సూచనలకై కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా నియోజకవర్గ నాయకులు బట్టా విజయ్ గాంధీ సమన్వయం తో తుమ్మల చెరువు పంచాయతీ పరిధిలో స్థానిక కాంగ్రెస్ శ్రేణుల సమన్వయంతో ముమ్మరంగా సాగుతున్న కాంగ్రెస్ ప్రచార యాత్ర.
ఈ కార్యక్రమంలో పెద్దలు సీనియర్ నాయకులు తాటి వెంకటేశ్వర్లు చాపా ముత్తయ్య పోడియం ముద్రాజు– ఇర్పా వెంకన్న–మడకం నాగేంద్ర బాబు మడకం రాజేష్ చింతా రవి పైదా నాగరాజు సొందే గణేష్ మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొరటికల్ గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు క్యామ మల్లేష్ గారి గెలుపుకై ఇంటింటి ప్రచారం

సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ : ఆత్మకూరు (యం) మండలం కోరటికల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు భువనగిరి పార్లమెంట్ బీఆరెస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేశం గారి కారు గుర్తుకు ఓట వేసి అధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు నరుకుడుబిందెల సైదులు, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి చుంచు శ్రీనివాస్,%దీ=ాఎ% మండల అధ్యక్షులు చుంచు నాగరాజు,మండల కార్యదర్శి సోలిపురం రాంరెడ్డి,పాలసంఘం మాజీ చేర్మేణ్ ఎరుకల రాములు గౌడ్,ఇప్పల్ల గ్రామ శాఖ అధ్యక్షులు వాకిటి సత్తిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు చుంచు చంద్రయ్య, సీనియర్ నాయకులు శ్రీరాముల క్రిష్ణహరి,నరుకుడుబిందెల అంజయ్య,బెజ్జరబోయిన లక్ష్మణ్,పన్నాల ఎల్లారెడ్డి,గౌడ సంఘం మాజీ అధ్యక్షులు బస్వ వీరాస్వామి గౌడ్,కుమ్మరికుంట్ల పరమేష్,యువజన నాయకులు నల్ల మహేష్,బొంత విఘ్నేష్,చిన్నం మణికంఠ,కుమ్మరికుంట్ల యాదయ్య, చుంచు రాజయ్య,చుంచు వీరాస్వామి, చుంచు లసుమయ్య,కుమ్మరికుంట్ల మురళి,చుంచు మల్లయ్య, చిన్నం సోమయ్య, తదితరులు పాల్గొన్నారు

డిసిసిబి చైర్మన్ మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీ జె యు జిల్లా అధ్యక్షులు షానూర్



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :యాదగిరిగుట్ట రూరల్ :
ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి జన్మదినం సందర్భంగా వంగపల్లి లోని లక్ష్మీ నరసింహ స్వామి ఫంక్షన్ హాల్ లో గొంగిడి మహేందర్ రెడ్డి గారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా
వాడితోపాటు జిల్లా ఉపాధ్యక్షులు యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

మానుకోట గడ్డ కాంగ్రెస్ అడ్డ..

- ఉపాధి హామీ పథకం తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది.
- సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.
- ఉపాధి హామీ కూలీలకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో వివరిస్తున్న కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు..

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మే 08,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలో పినపాక నియోజకవర్గం శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు గొల్లగూడెం చొప్పాలా తుమ్మలగూడెం గ్రామ పంచాయతీలలోని గ్రామీణ ఉపాధి హామీ పథకం పని చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీల ను క్లుప్తంగా వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎర్ర సురేష్, సిపిఎం మండలం కార్యదర్శి కొమరం కాంతారావు, తోలెం అప్పారావు అంబోజు నరేష్ నాయకులు కార్యకర్తలు యువకులు రైతులు తదితరులు పాల్గొన్నారు..

ప్రజాస్వామ్యం, సెక్యులరిజం పరిరక్షణకు ఇండియా కూటమిని గెలిపించండి.

- పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి లకు బుద్ధి చెబుతాం-
- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం.
- సీపీఐ బలపరచిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి విజయం కాంక్షిస్తూ విస్తృత ప్రచారం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,(సాయి కౌశిక్),మే 08,పాల్వంచ: ప్రజాస్వామ్యం సెక్యులరిజం పరిరక్షణకు రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం కోరారు. సీపీఐ బలపరచిన ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి విజయం కాంక్షిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం పలు వార్డులలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా విశ్వనాథం మాట్లాడుతు పదేళ్ల బిజెపి పాలనలో ప్రజలు మతాల మధ్య చిచ్చులు చిచ్చులు పెట్టేందుకు ప్రయత్నించింది తప్పితే దేశ అభివృద్ధికి పాటుపడలేదని మల్ల బిజెపి ప్రభుత్వం వస్తే దేశం మరింత ప్రమాదంలో పడుతుందని అన్నారు. దేశంలో మోడీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరగబోయే ఎన్నికల్లో ఇండియా కూటమి భారీ మెజార్టీ సాధిస్తుందనీ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపి ప్రజా ఆదరణ కోల్పోయిన పార్టీలుగానే మిగులుతాయి అన్నారు. దేశంలో బిజెపి, రాష్ట్రంలో బీఆర్ఎస్ గడిచిన 10 సంవత్సరాలలో ప్రజలకు తీరని అన్యాయం చేశారన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మిత్ర పక్షాలు బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు, మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణ చంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, దుర్గిరాల సుధాకర్, వీ పద్మజ, శనగారపు శ్రీనివాసరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, ముత్యాల కిరణ్ కుమార్, ఎస్ కే పాషా, వై వెంకట్రామయ్య, కోరే కృష్ణ, గాలి పద్మ, లక్ష్మి, జకరయ్య, గణేష్, సురేష్, సత్యనారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మనకోసం, మన రాష్ట్రం కోసం నిరంతరం పోరాడే ఏకైక పార్టీ బిఆర్ఎస్.

- బిఆర్ఎస్ అంటే భరోసా... సంక్షేమం అపర భగీరథుడు కేసీఆర్.
- బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత ని భారీ మెజారిటీతో గెలిపించాలి కోరుతూ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ... బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మే 08, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామ పంచాయతీలో రాష్ట్ర మాజీ ప్రభుత్వ విప్, పినపాక మాజీ శాసనసభ్యులు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితని గెలిపించాలని కోరుతూ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా... బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత ఉపాధి హామీ పనులు చేస్తున్న ప్రజలను కలిసి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు..
ఈ సందర్భంగా బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాలుగు నెలల్లోనే భ్రష్టు పట్టించిందని ఆమె , అన్నారు తెలంగాణ హక్కులను కాపాడే పార్టీ బిఆర్ఎస్ పార్టీ ఒక్కటేనని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి శ్రీమతి మాలోత్ కవిత ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె అన్నారు, హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం కావడంతో ప్రజలు బిఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారని ఆమె అన్నారు. రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరిగింది అన్నారు ప్రజలు మరోసారి మోసపోకుండా బిఆర్ఎస్ కు మద్దతు పలకలన్నారు, ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ తెలంగాణ ప్రజల ప్రయోజనాలు కాపాడడం కోసం బిఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. గతంలో 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు సమృద్ధిగా సంక్షేమ ఫలాలు అందించడం జరిగిందని సాగునీరు కరెంటు వంటి ఇబ్బందులు తలెత్తలేదన్నారు, మనకోసం మన రాష్ట్రం కోసం నిరంతరం పోరాడే ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు, ఆరు గ్యారెంటీల అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని ఆమె అన్నారు
ఈ కార్యక్రమంలో మొరంపల్లి బంజర బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కైపు ఖగేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేతుల పెద్ద వీర్రాజు, గంగుల చంద్రశేఖర్ రెడ్డి, బత్తుల రామ కొండారెడ్డి, కామసాని వెంకటేశ్వర్లు, బండారు సోమయ్య, మాజీ వార్డ్ నెంబర్ లు కామిరెడ్డి పద్మ,మేడం విజయలక్ష్మి, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు స్థానిక ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

ఎంపీ గా "ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్" ను పార్లమెంటుకు పంపుతాం

- ప్రశ్నించే గొంతుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆయన పార్లమెంట్లో ఉండాలి
- ఆయనను గెలిపించడానికి ప్రత్యేక బాధ్యతలు తీసుకుంటాం
- ఆర్ఎస్పి గెలుపు లక్ష్యంగా పనిచేస్తాం
- కొల్లాపూర్ నియోజకవర్గంలో సానుకూలంగా స్పందిస్తున్న ప్రజలు
- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ టీం , చిన్నంబావి మండల ఇంచార్జ్ పరమల ప్రకాష్

సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:
నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం చిన్నంబావి మండలం వెల గొండ గ్రామంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ టీం గ్రామ బూత్ నెంబర్ 166 బీ ఆర్ ఎస్ నాయకులతో సమావేశం కావడం జరిగింది. అనంతరం వారు వారితో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపుకి కృషి చేయాలని వారిని కోరడం జరిగింది గ్రామ పెద్దలు యువకులు అందరు కూడా వారికి సానుకూలంగా స్పందిస్తూ వారు కూడా మాట్లాడడం జరిగింది తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకొచ్చిన మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు ఆశీస్సులతో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్కు పంపిస్తామని వెలగొండ గ్రామ బీఆర్ఎస్ నాయకులు అంటున్నారు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ గురుకులాల సెక్రటరీగా ఉన్నప్పుడు మా గ్రామంలో పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు దారి చూపించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని పార్లమెంటుకు పంపించే ప్రత్యేక బాధ్యత తీసుకుంటామని గ్రామ ప్రజలతో ఓట్లు వేసి వేయించి మంచి మెజార్టీ ఇస్తామని గ్రామ ప్రజలు మాట్లాడడం జరిగింది ఆర్ఎస్పి గెలుపుకై కష్టపడతామని ఆయన పార్లమెంటులో ఉంటే ప్రశ్నించే గొంతుక ఉంటుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ ఈశ్వరయ్య. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శరత్ రెడ్డి యాదయ్య మద్దిలేటి కురుమయ్య మాజీ ఉప సర్పంచ్ సతీష్ కుమార్ శేఖర్ స్వేరో రాజు చిన్నంబావి మండల ఇంచార్జి పరమల ప్రకాష్ బోరవెల్లి రవికుమార్ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

వనపర్తి , గద్వాల్ జిల్లాలు రద్దయితే పని చేయమంటున్న క్షేత్రస్థాయి కాంగ్రెస్ లీడర్స్



- వనపర్తి, జోగులాంబ జిల్లాల రద్దు తప్పదా..?
- ఎంపీ ఎలక్షన్లో "ఆర్ఎస్పీ" కి కలిసొస్తున్న "గద్వాల , వనపర్తి" జిల్లా ప్రాంత వాసులు
- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తోనే ఆ జిల్లాలు రద్దు కాకుండా ఉంటాయి
- జిల్లాల రద్దుతో కేసీఆర్ వైపు చూస్తున్న జనం
- అయోమయంలో కాంగ్రెస్ శ్రేణులు... నోరు విప్పని రేవంత్
- నాగర్ కర్నూల్ పార్లమెంట్ ప్రాంతంలో విద్యాభివృద్ధి జరగాలంటే ..., ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను గెలిపించాలి

సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్: నాగర్ కర్నూల్ పార్లమెంటు స్థానంలో విద్యాభివృద్ధి జరగాలంటే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను గెలిపించాలని ఈ ప్రాంతం మేధావులు పిలుపునిస్తున్నారు. జోగులాంబ(గద్వాల) జిల్లా వనపర్తి జిల్లాలు రద్దు తప్పదా...? అంటూ కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న నిర్ణయాల వల్ల ఆ రెండు జిల్లాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు రద్దుకు ఏర్పాటు చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు గద్వాల జిల్లా నీ మహబూబ్నగర్లో వనపర్తి ని నాగర్ కర్నూల్ జిల్లాలో కలిపి ఉండే విధంగా జిల్లాలో ఏర్పాటు జరుగుతున్నదని వస్తున్న వార్తల పట్ల ఆయా ప్రాంతాల ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇలా అయితే మేము ఎలా జీవనం కొనసాగించాలి అంటూ వారు తలబాదుకు ంటున్నారు వ్యాపారవేత్తలు ఎన్నో టెన్షన్లకు గురవుతున్నారు ఈనెల 5న గద్వాలలో జరిగే రాహుల్ గాంధీ సభకు ప్రజలు ఆయా ప్రాంతాల రైతులు,కూలీలు భారీగా తరలి వెళ్తారన్న నమ్మకం లేకుండా పోతుందన్న అంశాలు చూస్తుంటే సభకు నీలి మేఘాలు కమ్ముకుంటున్నాయని, వద్దంతులు వస్తున్నాయి. జోగులాంబ గద్వాల జిల్లా వనపర్తి జిల్లా రద్దు అయితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ,లీడర్లు క్షేత్రస్థాయిలో పనిచేయడానికి ఇబ్బంది కలుగుతుందని కార్యకర్తలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న నిర్ణయాలు విచిత్ర, వింత నిర్ణయాల పట్ల ప్రజలే కాదు కార్యకర్తలు కూడా మదన పడుతున్నారు. దీనితో కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందికరంగా ఉందని, అందుకే బీఆర్ఎస్ పార్టీ దూసుకు వెళుతున్నదని, గ్రామాలలో ప్రజలు అంటున్నారు. అందుకే గత రెండు మూడు రోజులుగా గ్రామాలలో నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గాలలో ప్రజలు బీఆర్ఎస్ వైపు ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వైపు మొగ్గు చూపుతున్నారు. గ్రామాలలో ప్రజలలో వద్దంతులు మెండుగా కనిపిస్తున్నాయి. గతంలో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్.ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ విద్యాభివృద్ధి కోసం విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం ద్వారా గురుకుల పాఠశాల ఏర్పాటుచేసి ప్రజల మన్ననలు పొందారు. అదే విధంగా నేడు జరుగుతున్న ఎన్నికల్లో తనకు గ్రామాలలో మద్దతు పెరుగుతున్నది. అయితే రాష్ట్రంలో ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ తెలంగాణకు కెసిఆర్ అవసరము అని ప్రజలు భావిస్తున్నారు. అందుకే రేపు జరగబోయే ఎన్నికల్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్లో ప్రతిపక్షం పార్టీగా ఉన్న బీఆర్ఎస్ అధికార పార్టీకి గట్టి పోటీ ఇస్తున్నది. ప్రస్తుతం వనపర్తి గద్వాల జిల్లా ల ప్రజలు నాగర్ కర్నూల్ ఎంపీగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను గెలిపించుకుంటే జిల్లాల రద్దు అనేది జరగదని ప్రాంత ప్రజలు ఆలోచనలో మునిగారు దీనిని బట్టి చూస్తే పార్లమెంట్ ఎన్నికల్లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ఆ జిల్లాల ప్రజలు భారీ మెజార్టీ ఇవ్వబోతున్నారని పలు అంశాలు వెలుగులోకి వస్తున్నాయి ఇక ఏం జరుగుతుందో దీని గురించి మనమంతా వేచి చూడాల్సిందే

చామల కిరణ్ కుమార్ రెడ్డి గారి గెలుపుకై పల్లెర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం

సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్

బోనగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గారి గెలుపు కోసం పల్లెర్ల గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో కలిసి ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆత్మకూరు జెడ్పిటిసి కోడిత్యాల నరేందర్ గుప్తా గారు, పల్లెర్ల ఎంపిటిసి సోలిపురం మల్లారెడ్డి గారు, గ్రామ శాఖ అధ్యక్షుడు సామ నల్లా రెడ్డి , మాజీ వార్డ్ మెంబర్ సోలిపురం నరసింహారెడ్డి , పల్లెర్ల వర్కింగ్ ప్రెసిడెంట్ లోడి లింగస్వామి, కాంగ్రెస్ కార్యకర్తలు లోడి రాజశేఖర్ గౌడ్, బోలుగుల నరేష్, కాంగ్రెస్ యూత్ నాయకులు, పాల్గొన్నారు,జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్

బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు.

- సంఘం గ్రామం బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కందుల తానేష్ గౌడ్.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 8. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కందుల తానేష్ గౌడ్. మీడియాతో మాట్లాడుతూ అకాల వర్షానికి తడిచిపోయిన ధాన్యాన్ని కొనుగోలు వేగవంతం చేయాలని.

ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. రేపు జరగబోయే ఎన్నికల ప్రచారంలో భాగంగా తేదీ 9/5/2024 రోజున కేంద్ర హోంశాఖ మాత్యులు అమిత్ షా భారీ బహిరం గా సభకు స్వచ్ఛందంగా రైతులు. కార్యకర్తలు తరలి రావాలని కోరినారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కంది లక్ష్మారెడ్డి. పబ్బతి శేఖర్. చౌటుప్పల్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు మునగాల అమరేందర్ రెడ్డి. మండల కిసాన్ ఉపాధ్యక్షులు వాకిటి రమణారెడ్డి.పబ్బు కుమార్ గౌడ్ జనరల్ సెక్రెటరీ సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బడుగు ,బలహీన వర్గాలకు ఎల్లవేళలా అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ మాత్రమే.

- బిఆర్ఎస్, బిజెపిలు ఒక్కటే.. కాంగ్రెస్ కే మా మద్దతు.
- జాతీయ బిసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి .

సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.స్థానిక సత్తుపల్లి పట్టణంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి రెండు ఒకటేనని, గత పది సంవత్సరాలుగా అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ ఈ రెండు పార్టీలు బీసీలకు చేసేంది ఏమీ లేదని భవిష్యత్తులో చేస్తారని ఆశలు కూడా లేవని అందుకే బడుగు ,బలహీన వర్గాలకు ఎల్లవేళలా అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని కాబట్టి మా పూర్తి మద్దతు కాంగ్రెస్ పార్టీకి ఉంటుందని ఆయనఅన్నారు. గత బీ అర్ ఏస్ ప్రభుత్వం బీసీలను, దళితులను, గిరిజనులు, ఉద్యోగులను అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని కాబట్టే కేసిఆర్ కోటని బద్దలు కొట్టి రాష్ట్రంలో ప్రజలు ప్రజా సంక్షేమ పరిపాలన అందించే కాంగ్రెస్ పార్టీనీ అధికారంలోకి తీసుకు వచ్చారని ఆయన అన్నారు.అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కులాల వారీగా జనగణ చేస్తుందని, ఆ విధంగా చేయటం వల్ల భవిష్యత్తులో చట్టసభల్లోకి బీసీలు వచ్చే అవకాశం పెరుగుతుందని బీసీల జనాభా ఎంత ఉందో దేశంలో కూడా ఒక స్పష్టత వస్తుందని తద్వారా చట్టసభలో రిజర్వేషన్లు వచ్చి బీసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దుస్స వెంకటేశ్వర్లు సత్తుపల్లి మండల అధ్యక్షులు పామర్తి నాగేశ్వరరావు , జిల్లా నాయకులు రంగారావు , రజక సంఘం సత్తుపల్లి టౌన్ అధ్యక్షులు విరివాడ నాగభూషణం , టోపీ శీను ,కమల్ పాషా ,మానుకోట ప్రసాద్, కిషన్ సెల్ జిల్లా కార్యదర్శి సాయి శ్రీనివాస్, ఆనంద్ , వెంకట్ తదితరులు పాల్గొన్నారు

మాజీ ఉపసర్పంచ్ నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి

ప్రజాస్ఫూర్తి జవహర్ నగర్ 08 మే 2024.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ సిపిఐ కాలనీ లోని పోచమ్మ తల్లి ఆలయంలో మాజీ ఉప సర్పంచ్ నర్సింహా గౌడ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు తదుపరి కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అన్ని దానాలలో కల్లా అన్నదానం చాలా గొప్పదని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జవహర్ నగర్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్,ఏ బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనంత లక్ష్మి, వర్కింగ్ ప్రెసిడెంట్ నరిశెట్టి కిరణ్ కుమార్, గడ్డం శ్రీనివాస్,దేవేందర్ రెడ్డి,వీర భాస్కర్,రజిత గోపాల్,గండి సునీత,చింత విజయ,రాజు యాదవ్, వినయ్, రేణు కుమార్, హరీష్, సుగుణ, వెంకటేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపికి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి నన్ను గెలిపించండి

సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ : భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గారు ఆత్మకూరు మండలంలో ఓటర్లను కలిసి ఓటు అభ్యర్థిస్తున్న బూర నర్సయ్య గౌడ్ గారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు చేపట్టి దేశాన్ని ప్రగతి ప్రదంలో నడిపిస్తున్న మోడీ గారు మన జిల్లాకు ఎయిమ్స్ హాస్పటల్ మంజూరు చేయడం పాస్పోర్ట్ కేంద్ర ఏర్పాటు చేయడం కేంద్ర విశ్వవిద్యాలయం జాతీయ రహదారులు మత శిశు ఆస్పటల్ చేనేత కార్మికులకు ఆసు యంత్రాలు హ్యాండ్లూమ్ కేంద్రాలు ప్రధానమంత్రి కిసాన్ సన్మానిధి అనేక సంక్షేమ పథకాలు మంజూరు చేయడం జరిగింది ప్రజలందరూ కూడా ఆలోచించి మోడీకి ఈసారి ఓటు వేసి బోనగిరి పార్లమెంట్లో నన్ను గెలిపించినట్లయితే ఈ ప్రాంత ప్రజల ఆశయాలను నెరవేరుస్తానని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి అశోక్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి తవిటి రామిరెడ్డి రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ పడాల శ్రీనివాస్ బొట్టు అబ్బయ్య జిల్లా నాయకులు బొబ్బలి ఇంద్రారెడ్డి బొట్టు కృష్ణ దయ్యాల కుమారస్వామి బండారు సత్యనారాయణ అనంతుల పాండురంగారెడ్డి ఆంజనేయులు మేడి సాగర్ నరసింహ శెట్టిపల్లి కుమార్ లోడి వెంకటయ్య పరకాల రాంబాబు బబ్బూరు లింగస్వామి బబ్బూరి వీరస్వామి లోడ్ వెంకటయ్య పైల ప్రశాంత్ ఏలూరు పవన్ రెడ్డి గడ్డం స్వామి గాద గాని కృష్ణమూర్తి వినోద్ గణేష్ రెడ్డి మధు మహేష్ గణేష్ సాయి నరేష్ తదితరులు పాల్గొన్నారు

ఆర్థిక సహాయం అందజేత.

కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి సౌజన్యంతో.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 8.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బంది కాశపాక యాదయ్య ఆరోగ్యం బాగా లేక మరణించారు, ఆ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు.వాకిటి అనంతరెడ్డి. అరూరు గ్రామానికి వెళ్లి కాశపాక యాదయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసినరు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు, సేవాదళ్ జిల్లా జనరల్ సెక్రటరీ కోప్పుల బాలరాజు, జిల్లా %బాజ% సెల్ ఉపాధ్యక్షులు సుంకిశాల పరమేశ్, గ్రామ శాఖ జనరల్ సెక్రటరీ కోడితల కరుణాకర్,పోలెపాక చంద్రయ్య మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వేముల ఎట్టయా,దామెర అనంత చారి, జిక్కిడి సాయిరెడ్డి,రెబస్ సత్తయ్య,రెబస్ నరేష్ ,చిలకమరి శీను,భోగారం యాదయ్య మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మల్లు రవి ని గెలిపించండి కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండండి

- కల్వరాల గ్రామ ఉపాధి హామీ కూలీలతో కాంగ్రెస్ నాయకుల సమావేశం
- కల్వరాల గ్రామ యువ నాయకుడు మరియు మంత్రి జూపల్లి ప్రధాన అనుచరుడు కల్వరాల నరసింహ

ఖ

సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్: వీపనగండ్ల మండలం కల్వరాల గ్రామంలో బుధవారం ఉపాధి హామీ కూలీలతో సమావేశమై పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లు రవి కి ఓటు వేయాలని కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలపై కల్వరాల గ్రామానికి మంత్రి జూపల్లి కృష్ణారావు చేస్తున్న కృషిపై వారికి వివరిస్తున్న మంత్రి జూపల్లి ప్రధాన అనుచరుడు కల్వరాల నరసింహ అనంతరం వారు మాట్లాడుతూ మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారిని కోరడం జరిగింది. అసెంబ్లీ ఎన్నికలలో గ్రామం నుంచి 729 ఓట్ల మెజారిటీతో బ్రహ్మాండంగా ఆదరించారని అంతే ఆప్యాయతతో పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని వారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలవరాల గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు

నకిలీ విత్తనాలను అమ్మితే సంబంధిత డీలర్ల పై చట్టపరమైన చర్యలు తప్పవు.

- వానాకాలం లో రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి.
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మే 08, బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లాలో రాబోయే వర్షాకాలం సీజన్ కు సంబంధించిన విత్తనాలు ఎరువుల ఏర్పాటు ప్రణాళిక సమాయక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ జిల్లాలో సాగు విస్తీర్ణం ఆధారంగా కావాల్సిన పత్తి, మొక్కజొన్న మిర్చి విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. విత్తనాల కొరత లేకుండా చూడాలని, పత్తి విత్తనాలను గరిష్ట అమ్మకం ధర 864 /- ప్యాకెట్ చొప్పున మాత్రమే అమ్మాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలను అమ్మినట్లు తెలిస్తే సంబంధిత డీలర్లపై చట్టవరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ శాఖ అధికారులు నాణ్యమైన విత్తనాలను రైతులు సాగు చేసేలా రైతు వేదికలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. రాబోయే వాన కాలంలో సాధారణ వర్షపాతం సమోదయ అవకాశాలు ఉన్నాయని, కావున సాగు విస్తీర్ణం పెరుగుతుందని దానికి అనుగుణంగా విత్తనాలను ప్రణాళికాబద్ధంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ డీలర్లను ఆదేశించారు. జిల్లాలో పత్తి 2,16,625 ఎకరాలలో, మొక్కజొన్న 60 వేల రెండు వందల ఎకరాల్లో మరియు మిరప 32 వేల 168 ఎకరాల్లో సాగు ప్రణాళిక ఉందని దానికి అనుగుణంగా విత్తనాలతో పాటు ఎరువులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. డీలర్లు విత్తనాలను అమ్మేటప్పుడు రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని సూచించారు. రైతులు లూజుగా విత్తనాలను, గుడ్డ సంచుల్లో విత్తనాలను కొనుగోలు చేయరాదని కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు విత్తనాల నమూనాలను సేకరించి విశ్లేషణ ప్రకారం విత్తనాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. జిల్లాలో ఉపాధి హామీ పథకంలో చెరువులలో పుడుక తీసిన మట్టిని పంటచేయులకు వాడుకునే లాగా రైతులను అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల అధికారి సూర్య నారాయణ, జిల్లా సహకార శాఖ అధికారి ఖుర్షీద్, జిల్లా డివిజన్ స్థాయి వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు,విత్తనాలు, ఎరువుల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

కారు గుర్తుపై ఓటు వేసి ఎంపీ నామా నాగేశ్వరావు ని గెలిపించండి

- ప్రచారంలో సంద్ర వెంకట వీరయ్య
- సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరావు , రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , సంద్ర వెంకటవీరయ్య .

సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.
ఖమ్మం పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని త్రివేణి స్కూల్ రోడ్ నందు ఏర్పాటుచేసిన 1, 2, 13 వార్డుల నాయకుల సంయుక్త సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరావు పాల్గొని ఓట్లను అభ్యర్థించారు. వార్డు పరిధిలోని బూత్ ల్లో ప్రచారం నిర్వహిస్తున్న బూత్ కమిటీల సభ్యులతో మాట్లాడి ప్రచారం విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. కాంగ్రెస్ అమలు చేయని హామీలను, నాడు కెసిఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రతి ఒక్కరికి తెలిపి కారు గుర్తుపై ఓటు వేసి ప్రశ్నించే గొంతుకగా ఖమ్మం పార్లమెంటు అభ్యర్థిగా, అనునిత్యం అందుబాటులో ఉండే వ్యక్తిగా వారిని గెలిపించాలని ప్రతి ఓటర్ ని కలిసి విజ్ఞప్తి చేయాలని తెలిపారు.

సంక్షేమ విభాగం విధులు ఎంతో బాధ్యతాయుతమైనవి.

- డీజీఎం పర్సనల్ ఎస్. రమేష్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మే 08,జనరల్ మేనేజర్ కార్యాలయ సమావేశ మందిరం నందు డీజీఎం పర్సనల్ ఎస్. రమేష్ అధ్యక్షతన ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ కు సంబందించిన సంక్షేమ అదికారులు, పి.ఓ.ఏ లు మరియు ఆయా డిపార్ట్మెంట్ల మినిస్ట్రియల్ స్టాఫ్ తో సమీక్షా సమావేశం నిర్వహించబడినది.
ఈ సందర్భంగా డీజీఎం పర్సనల్ ఎస్. రమేష్ మాట్లాడుతూ.. సంక్షేమ విభాగం విధులు ఎంతో బాధ్యతాయుతమైనవి. కావున, ఉద్యోగుల జీతభత్యాలు చెల్లింపు ప్రక్రియలో సంబందిత సమస్యల పరిష్కరించడంలో అలాగే, అర్హత గల ఉద్యోగుల ప్రమోషన్ పాలసీల అమలుకు పాటించవలసిన నియమ నిబందనలు తెలియజేస్తు నిర్ణీత కాలవ్యవధిలో ఉద్యోగులకు సంబంధించిన టైమ్ టెండ్ %డ% క్యాడర్ స్కీమ్ ప్రమోషన్ పాలసీలు, పద్ధతులు గురించి సమీక్షించి పై ఆక్టివిటీల్లో సమర్దవంతంగా, నిర్వాహణకై మరియు ఉద్యోగుల ఇతర సమస్యల సత్వర పరిష్కారానికై తగు సూచనలు చేస్తూ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉద్యోగుల పదవి విరమణ బెనిఫిట్స్, సి.ఎం.పి.ఎఫ్, పెన్షన్, గ్రాట్యుటీ, అదే విధంగా హెచ్.బి.ఏల్.ఐ.ఆర్. ఎస్/ సి పి ఆర్ ఎం ఎస్ క్లైమ్స్ కొరకు సంబంధిత ఉద్యోగుల నుంచి తగిన డాక్యుమెంట్స్ తీసుకొని వాటిని సకాలములో క్లియర్ చేయాలి, అలాగే భవిష్యత్తు సౌలభ్యం కొరకు ఉద్యోగులందరి వ్యక్తిగత మరియు ఫ్యామిలీ ఫోటోలను ఎస్ ఎ పి నందు భద్ర పర్చుట కొరకు సకాలంలో సంబందిత గని సంక్షేమ అధికారి కి అందజేయవలసి నదిగా ఉద్యోగులలో అవగాహన కల్పించాలి. అలాగే గైర్హాజరు కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహించి విధులకు సక్రమంగా హాజరయ్యేలా చూడాలి. పర్సనల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు, డిప్యూటీ పర్సనల్ మేనేజర్, సీనియర్ పర్సనల్ అధికారులు మరింత నిబద్ధతతో పని చేస్తూ ఎలాంటి విమర్శలకు తావులేకుండ పారదర్శకంగా తమ వంతు సేవలు అందించాలి అని తెలియజేశారు.
ఈ సమావేశంలో... డివై. పిఎం అవినాష్ , సీనియర్ పిఓలు ఎస్. శ్రీనివాస్ , వి రామేశ్వర రావు మరియు డిప్యూటీ సూపరింటెండెంట్ మధు , గురు ప్రసాద్ ఇతర మినిస్ట్రియల్ స్టాఫ్ పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీలో చేరిన బీ అర్ ఎస్ పార్టీ కుటుంబాలు.

సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.స్థానిక రాజీవ్ కాలనీలో బీ అర్ ఎస్ పార్టీ కు చెందిన సుమారు 70 కుటుంబాలు ఆ పార్టీకి రాజీనామా చేసి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మాట్లాడుతూ రాబొయ్యే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామ్ రెడ్డి కి ఓటు వేసి అత్యధిక మెజార్టీ రావాలి అని వారు తెలిపారు, ప్రతి ఒక్కరు పార్టీ కోసం కలిసి కట్టుగా పనిచెయ్యాలి అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్.డి.ఎ కూటమి దాని మిత్రపక్షాలను ఓడించండి

- సిపిఐ (ఎమ్ ఎల్) ఎన్ డి



సీ కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి. మే 08,పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్.డి.ఎ కూటమిని దాని మిత్రపక్షాలను ఓడించాలని విప్లవ సంస్థలకు విప్లవకారులకు ఓట్లు వేసి గెలిపించాలని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పిలుపు నిస్తున్నట్లు సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ బయ్యారం మండల కార్యదర్శి సనప పోమయ్య, పి డి ఎస్ యు రాష్ట్ర నాయకుడు జె గణేష్ తెలిపారు.
దేశంలో 18వ సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న వేళ బిజెపి నాయకత్వాన గల ఎన్.డి.ఎ కూటమి మూడవసారి విజయాన్ని సాధించాలని తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తుందని 400 స్థానాలు గెలుపొంది దేశాన్ని హిందూ రాష్ట్రంగా మార్చాలని చూస్తుందని ఇప్పటికే బీజేపీ దేశంలో పార్లమెంటరీ నియంతృత్వాన్ని అమలు చేస్తూ రైతులకు వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చి దేశ రైతాంగం నడ్డి విరువగా, కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు కార్మిక కోడ్లు తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాల రాసిందని మొత్తం ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్ వ్యవస్థకు ధారా దత్తంగా అప్పగించాడని మతం మత్తు చల్లుతూ ప్రజల మధ్య మత విద్వేశాలను రెచ్చగొడుతున్నారని దేశంలో లౌకిక అనే పదానికి తావు లేకుండా ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తూ ఎదురు తిరిగే వారిని నిర్బంధిస్తూ విప్లవకారులను ఎన్కౌంటర్ పేరా హత్యలు చేస్తున్నారు బిజెపి కార్పొరేట్ వ్యవస్థను బాగు చేయడానికి తప్ప ప్రజల కోసం కాదని అందుకే బిజెపికి తగిన గుణపాఠం చెబుతూ ఎన్.డి.ఎ కూటమిని ఓడించాలని విప్లవ సంస్థలకు, విప్లవకారులకు ఓట్లు వేసి గెలిపించాలని వారు తెలిపారు.

ఎన్.డి.ఎ కూటమి దాని మిత్రపక్షాలను ఓడించండి.

- సిపిఐ (ఎంఎల్) ఎండి.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మే 08,పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్.డి.ఎ కూటమిని దాని మిత్రపక్షాలను ఓడించాలని విప్లవ సంస్థలకు విప్లవకారులకు ఓట్లు వేసి గెలిపించాలని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పిలుపు నిస్తున్నట్లు సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకుడు బి రాంసింగ్ తెలిపారు.
దేశంలో 18వ సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న వేళ బిజెపి నాయకత్వాన గల ఎన్.డి.ఎ కూటమి మూడవసారి విజయాన్ని సాధించాలని తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తుందని 400 స్థానాలు గెలుపొంది దేశాన్ని హిందూ రాష్ట్రంగా మార్చాలని చూస్తుందని ఇప్పటికే బీజేపీ దేశంలో పార్లమెంటరీ నియంతృత్వాన్ని అమలు చేస్తూ రైతులకు వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చి దేశ రైతాంగం నడ్డి విరువగా, కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు కార్మిక కోడ్లు తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాల రాసిందని మొత్తం ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్ వ్యవస్థకు ధారా దత్తంగా అప్పగించాడని మతం మత్తు చల్లుతూ ప్రజల మధ్య మత విద్వేశాలను రెచ్చగొడుతున్నారని దేశంలో లౌకిక అనే పదానికి తావు లేకుండా ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తూ ఎదురు తిరిగే వారిని నిర్బంధిస్తూ విప్లవకారులను ఎన్కౌంటర్ పేరా హత్యలు చేస్తున్నారు బిజెపి కార్పొరేట్ వ్యవస్థను బాగు చేయడానికి తప్ప ప్రజల కోసం కాదని అందుకే బిజెపికి తగిన గుణపాఠం చెబుతూ ఎన్.డి.ఎ కూటమిని ఓడించాలని విప్లవ సంస్థలకు, విప్లవకారులకు ఓట్లు వేసి గెలిపించాలని వారు తెలిపారు.
ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్) రాష్ట్ర నాయకులు సనప పుమ్మయ్య, సిపిఐ (ఎం-ఎన్డీ) జిల్లా నాయకుడు పాపారావు, పట్టణ నాయకుడు బిఎన్ కాంతారావు, పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ సాంబ, జిల్లా కోశాధికారి జె గణేష్ పాల్గొన్నారు.

భువనగిరి ఎంపీగా క్యామ మల్లేష్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

- మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్

సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి(శ్రీనివాస్) మే 8:భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని చౌటుప్పల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు . ఈ సమావేశానికి మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ హాజరై మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు క్షేత్రస్థాయిలో గ్రామాలలో పర్యటించి గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చేసినటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలని ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి ఒక్క ఓటరుని చైతన్యపరిచి బిఆర్ఎస్ పార్టీకి అత్యధికంగా ఓట్లు వేయించి భువనగిరి ఎంపీ సీటు గెలిపించుకొని కెసిఆర్ కి కానుక ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త అంకిత బావంతో పనిచేయాలన్నారు. కొంతమంది నాయకులు స్వార్థంతో స్వప్రయోజనాల కోసం పార్టీ మారిన కార్యకర్తలు అధైర్య పడొద్దు అన్నారు. నేటి కార్యకర్తలు భవిష్యత్తులో నాయకులు అవుతారని, ప్రజా ప్రతినిధులు అవుతారని అందరికీపార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఢిల్లీ మాధవరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బత్తుల సింహాద్రి, అంకిరెడ్డిగూడెం మాజీ సర్పంచ్ మల్లేష్ గౌడ్, తాజా మాజీ వార్డు మెంబర్ జంగం నవీన్, యూత్ అధ్యక్షులు యముడాల సాయి, చెన్నోజు రాఘవేంద్ర చారి, ఎంగలి రవీందర్ రెడ్డి, పిసాటి భూపాల్ రెడ్డి, గునుగంటి శంకర్, సామిడి బాల్ రెడ్డి, బోనకుర్తి శ్రీనివాస్, ఎంగలి నర్సిరెడ్డి, చెరుకు శ్రీశైలం, యముడాల మల్లేష్, గుర్రం నరసింహ,ఆనందాసు రమేష్, ముప్పిడి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీగా మల్లురవిని ఆశీర్వదించి గెలిపించండి

కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

ఆరు గ్యారంటీలు అమలు కావాలంటే మల్లు రవి గెలవాలి

ఉపాధి హామీ కూలీలతో ప్రచారం చేస్తున్న శారద రాజమౌళి యువ నాయకులు

కాంగ్రెస్ పార్టీ ముక్కిడి గుండం గ్రామ యువ నాయకులు శారద రాజమౌళి

సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం అని ఉపాధి హామీ కూలీలతో కలిసి పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించిన ముక్కిడి గుండం గ్రామ యువ నాయకులు శారద రాజమౌళి అనంతరం ఆయన వారితో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినా కొద్ది కాలంలోనే ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రయాణిస్తుందని ఆయన వారికి గుర్తు చేయడం జరిగింది అలాగే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మల్లు రవి ని అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపితే మిగతా హామీలు కూడా ఒకదాని తర్వాత ఒకటి అమలు అవుతాయని ఆయన వారితో తెలిపారు ఉపాధి హామీ కూలీలు కూడా ఆయన ప్రచారానికి సానుకూలంగా స్పందిస్తూ మల్లు రవికే మద్దతిస్తాం అంతున్నారనీ ఆయన ఈ సందర్భంగా పత్రికా మిత్రులకు తెలియజేయడం జరిగింది ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట

తప్పడని ఆయన మరోసారి వారికి గుర్తు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పెద్దలు యువకులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది..

- ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోండు బోందయ్య .
- మాదిగలు కాంగ్రెస్ వైపే ఉన్నారు..
- తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి..
- మాదిగల ఓట్ల కోసమే బిజేపీ వర్గీకరణకు మద్దతు..

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం: తెలంగాణలోని మాదిగలు అందరూ కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారు అన్నారు ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొండు బోందయ్య. బుధవారం కూసుమంచి మండల కేంద్రంలోనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎస్సీ సెల్ నియోజకవర్గ స్థాయి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.. ఎస్సీ వర్గీకరణ అంశం కోర్టు పరిధిలో ఉంది .. ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పలు సందర్భంలో స్పష్టం చేసిన విషయం గుర్తు చేశారు .. ఇటీవల కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన దళిత డిక్లరేషన్ లో కూడా వర్గీకరణ అంశం ఉందని తెలిపారు.. ఎస్సీ వర్గీకరణ విషయంలో మంద కృష్ణమాదిగ నిర్ణయాన్ని గౌరవిస్తామని కానీ మాదిగ జాతి మొత్తం బీజేపీ వైపే ఉందని మంద కృష్ణమాదిగ చేస్తున్న ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. పార్లమెంట్ లో పూర్తి మెజారిటీ ఉండి కూడా ఎస్సీ వర్గీకరణ విషయంలో కాలయాపన చేస్తూ మాదిగలను మభ్యపెడుతుందని అన్నారు. నిజంగా ఎస్సీ వర్గీకరణపై బీజేపీకి చిత్త శుద్ధి ఉంటే ఆర్టికల్ 370 రద్దు చేసినట్లు ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. పూర్తి మెజారిటీ ఉండి గతంలో అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కలిపిస్తామని హామీ ఇచ్చిన బీజేపీ పది సంవత్సరాలు కేంద్రంలో అధికారంలో ఉండి కూడా ఎస్సీ వర్గీకరణ చేయకుండా మాదిగలను మోసం చేసింది అన్నారు. ఇప్పుడు కొత్తగా ఎస్సీ వర్గీకరణ అంశం ఓట్ల కోసమే ముందుకు తెచ్చింది అని దుయ్యబట్టారు.. ఒక్క కాంగ్రెస్ పార్టీలో మాత్రమే దళితులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. తరతరాల నుండి కాంగ్రెస్ పార్టీ వైపే దళితులు ఉన్నారు. దళితుల్లో రాజకీయంగా ఎదిగిన నాయకులు ఒక్క కాంగ్రెస్ పార్టీలో మాత్రమే కనపడతారు.. ఇతర పార్టీల్లో కనీసం దళిత నాయకత్వమే కనపడదని తెలిపారు. మే 13 పార్లమెంట్ ఎన్నికలో కూడా తెలంగాణ మాదిగ సమాజం మొత్తం కాంగ్రెస్ వైపే ఉంటుందని . అలాగే ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామసహాయం రఘురాం రెడ్డి వెనకే పాలేరు నియోజకవర్గ మాదిగ ప్రజానీకం నిలుస్తుందని .. ఈ ఎన్నికలో పాలేరు నియోజకవర్గం నుండి అత్యధిక ఓట్ల మెజారిటీని ఇచ్చి ఎంపీగా రఘురాం రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ నాయకులు ఎంపీటీసీ మదాసు ఉపేందర్ రావు , కొరివి వెంకటరత్నం , యడవల్లి ముత్తయ్య , కొండ శ్రీనివాస్ , చాట్ల సత్యనారాయణ ,కనకం మైసయ్య తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే దళితుల అభివృద్ధి

- ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్

సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) మే 8
దళితుల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్ అన్నారు. బుధవారం చౌటుప్పల్ మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఊదరి శ్రీనివాస్ మాట్లాడుతూ దళితుల అభివృద్ధికి నాటి, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నా యన్నారు. బీజేపీని గెలిపిస్తే రాజ్యాంగం మార్పుతో పాటు దళితుల రిజర్వేషన్లు రద్దవుతాయన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దళితులకు ఒరిగిందేమీ లేదన్నారు. దళితుల సంక్షేమాన్ని కోరుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికలలో దళితులందరూ చెయ్యి గుర్తుపై ఓటు వేసి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భువనగిరి ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.

భువనగిరి ఎంపీగా బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను అత్యధిక మేజారిటీతో గెలిపించాలి

- ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయలింగస్వామి

సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)మే 8
చౌటుప్పల్ మండలం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భవన్ లో బుధవారం ఎమ్మార్పీఎస్ ముఖ్యకార్యకర్తలు సమావేశం నిర్వహించారు.
ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బొడ్డు శ్రవణ్ కూమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 13 వ తేదీన జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బిసి బిడ్డ
బూర నర్సయ్య గౌడ్ ను అత్యధిక మేజారిటీ తో గెలిపించవలసిన భాధ్యత ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ ల ప్రజలపైనా వున్నదని అన్నారు. అనంతరం చౌటుప్పల్ మున్సిపాలిటీ ఎమ్మార్పీఎస్ కన్వీనర్ గా ఊదరి శ్రీకాంత్ ను నియమించారు.ఈ కార్యక్రమంలో. ఎర్ర శ్రవణ్, ఎర్ర దిలిప్ ,శీవాజీ. కడుపు శ్రవణ్, సుక్క ప్రవీణ్ లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించండి.

సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డిని గెలిపించడం ద్వారా రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలనే లక్ష్యం తో ప్రతి ఒక్కరూ పని చేయాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామిశెట్టి సుబ్బారావు పిలుపునిచ్చారు. పట్టణ పరిధిలోని గుడిపాడు రోడ్డు, జవహర్ నగర్, రాజీవ్ రోడ్లలో బుధవారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో అన్నదమ్ముల్లా జీవనం కొనసాగించేందుకు కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమన్నారు. అన్ని మతాలవారు, కులాల వారి అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలను అర్పించారన్నారు. సోనియా గాంధీ నేతృత్వంలో మన్మోహన్ సింగ్ ప్రజా రంజక పాలన అందించారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అస్థిత్వం

ప్రశ్నార్థకంగా మారుతున్న తరుణంలో గాంధీల కుటుంబానికి అండగా నిలవాలని రామిశెట్టి సుబ్బారావు కోరారు. ఈ ప్రచారంలో ఆయనతోపాటు భోగి వీరస్వామి, పూచి గోవర్ధన్, మారుతి బాబురావు, కుమారి, గంట విష్ణు, ప్రసాదు, నాగేశ్వరరావు శేషగిరిరావు సత్యం తదితరులు మాట్లాడారు.

కొప్పురాయి లో రైతు వేదిక సమావేశం

సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి మే 8, టేకులపల్లి మండలం బుధవారం కొప్పురాయి గ్రామ పంచాయతీ కార్యాలయం వేదికగా రైతు సమావేశం జరిగింది.ఐటీసీ ఏరియా మేనేజర్ జితేందర్ , రామారావు మేనేజర్, ఫీల్డ్ అసిస్టెంట్ పాపారావు , శ్రీను ఫీల్డ్ అసిస్టెంట్, ఆదర్శ రైతులు సుబ్బారావు , భూక్యా వెంకటేష్ , ఈసాల దేవయ్య , ఈశ్వరి టెక్నికల్ అసిస్టెంట్ ప్రసంగించారు.ఈ సమావేశం లో జామెయిల్ పంట మొక్కల పోషణ, తోటల నిర్వహణ, మేనేజమెంట్, అధిక దిగుబడి తదితర విషయాలు రైతులకు సూచించడం జరిగింది. 100 రోజులు పతకం కింద మొక్కలు నటితే వచ్చే పెట్టుబడి సహాయం మరియు ఇతర గవర్నమెంట్ స్కీం కింద ఈ విదంగా ఆన్లైన్ చేసుకోవాలో సూచనలు చేశారు.

పార్టీలకతీతంగా.. రాఘవేంద్రకు

- పట్టభద్రుల మద్దతు:
- పట్టభద్రుల నుంచి విశేష స్పందన

సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) మే 8: నల్లగొండ – ఖమ్మం – వరంగల్ పట్టభద్రుల ఎన్నికల్లో పార్టీలకతీతంగా.. పట్టభద్రులు ఆర్జీవి మీడియా అధినేత, ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవేంద్ర ఐతగోనికి మద్దతు తెలుపుతున్నారు. బుధవారం బెల్లి యాదయ్యను కలిశారు. ఆత్మీయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. పట్టభద్రులను కలిసి ఓటు వేయాలని కోరుతున్నారు. గత రెండేళ్లుగా ప్రజా సేవే పరమావధిగా సాగుతున్న తనకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని పట్టభద్రులు తెలిపారు. నిరుద్యోగులు, ఉద్యోగులమంతా తన వెంటే ఉంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ నిరుద్యోగులు, ఉద్యోగులను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. గత 16ఏళ్లుగా అనేక సమస్యలపై



పోరాడానని గుర్తు చేశారు. ఆర్జీవి మీడియా ద్వారా వేలాది మంది నిరుద్యోగులకు చేయూతనందించడంతో పాటు వారి ఉద్యోగాల కల్పనకు విశేష కృషి చేశానన్నారు. మీ అమూల్యమైన ఒకే ఒక్క ఓటు తనకు వేసి గెలిపిస్తే.. మీ గొంతుకగా మారి సమస్యలపై సమరశీల పోరాటం చేస్తానన్నారు. ఆయన వెంట పట్టభద్రులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

తడిసిన వరి ధాన్యం పరిశీలనచేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ : ఆత్మకూర్(ఎం) మండల కేంద్రంలో నిన్న సాయంత్రం కురిసిన అకాల వర్షానికి తడిసిన రైతుల వరి ధాన్యాన్ని మార్కెట్ యార్డులో బిఆర్ఎస్ నాయకులు పరిశీలించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ రైతులకు ట్రాన్స్ పోర్ట్ ఇబ్బందు లేకుండ చూసి వరి ధాన్యానికి ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ కచ్చితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేని పక్షాన ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ రైతుల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేష్,మామిడి శ్రీనివాస్ రెడ్డి,మాజీ అధ్యక్షులు బాషబోయిన ఉప్పలయ్య జిల్లా నాయకులు కోరె భిక్షపతి యాస ఇంద్రారెడ్డి స్థానిక ఎంపీటీసీ యాస కవిత మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి,బీసు ధనలక్ష్మీ,పుట్టనర్సిరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, కొల సత్తయ్య గౌడ్, రామ్ రెడ్డి,దారం ఆంజనేయులు ఉపేందర్ రెడ్డి,సత్తిరెడ్డి నాతి రాజు నాతి స్వామి ఎలగందుల విజయ్ మణికుమార్ టీఆర్ఎస్వి అధ్యక్షులు నాగరాజు,సతీష్ ,విశాల్ ,వినయ్ మహేందర్ రెడ్డి, గట్టు అశోక్ పాశం శేఖర్, మజ్జిగ రాంబాబు పాశం అశోక్ ఎలిమినేటి వెంకటేష్ మద్దెల సాయి రామ్ లోడి మధు కొమ్మరాజుల శ్రీను లోడి భిక్షపతి,సైదులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

భువనగిరి ఎంపీగా క్యామ మల్లేష్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

- మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్

సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి(శ్రీనివాస్) మే 8: భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని చౌటుప్పల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు . ఈ సమావేశానికి మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ హాజరై మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు క్షేత్రస్థాయిలో గ్రామాలలో పర్యటించి గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చేసినటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలని ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి ఒక్క ఓటరుని చైతన్యపరిచి బిఆర్ఎస్ పార్టీకి అత్యధికంగా ఓట్లు వేయించి భువనగిరి ఎంపీ సీటు గెలిపించుకొని కెసిఆర్ కి కానుక ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త అంకిత బావంతో పనిచేయాలన్నారు. కొంతమంది నాయకులు స్వార్థంతో స్వప్రయోజనాల కోసం పార్టీ మారిన కార్యకర్తలు అధైర్య పడొద్దు అన్నారు. నేటి కార్యకర్తలు భవిష్యత్తులో నాయకులు అవుతారని, ప్రజా ప్రతినిధులు అవుతారని అందరికీపార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఢిల్లీ మాధవరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బత్తుల సింహాద్రి, అంకిరెడ్డిగూడెం మాజీ సర్పంచ్ మల్లేష్ గౌడ్, తాజా మాజీ వార్డు మెంబర్ జంగం నవీన్, యూత్ అధ్యక్షులు యముడాల సాయి, చెన్నోజు రాఘవేంద్ర చారి, ఎంగలి రవీందర్ రెడ్డి, పిసాటి భూపాల్ రెడ్డి, గునుగంటి శంకర్, సామిడి బాల్ రెడ్డి, బోనకుర్తి శ్రీనివాస్, ఎంగలి నర్సిరెడ్డి, చెరుకు శ్రీశైలం, యముడాల మల్లేష్, గుర్రం నరసింహ,ఆనందాసు రమేష్, ముప్పిడి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

రాజన్నకు మాటిచ్చాం - కిరణ్ అన్నని గెలిపిస్తాం

- పంతంగి గ్రామ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ బోయ రాంచందర్



సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)మే 8: భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రతి ఓటర్ ని కలిసి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఆగస్టు నెలలో రెండు లక్షల రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం చేయబోతున్నదని తెలియజేస్తూ చేయి గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంతంగి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుర్వి రాజ్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ బోయ అంబేద్కర్ మండల నాయకులు చేరిక అంజిరెడ్డి, దూడల అశోక్ గౌడ్, బి యాదయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్ బోయ యాదయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కడగంచి జనార్దన్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు బోయ వెంకట్, వెలిజాల జగదీష్, నందగిరి వెంకటేష్, యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ తూర్పుంటి వంశీ, బుడిగె ఉపేందర్, కడెం లింగస్వామి, అంతటి వెంకటేష్, కడగంచి అన్వేష్, బోయ నిరంజన్, బోయ ఆనంద్, బోయ రాజు, వంశీ,అరవింద, చిరు, నాయకులు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గడప గడపకు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

చేగుంట మే 08 (సీ కే న్యూస్) మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయ పేట గ్రామంలో నిన్నటి రోజు ఇంటింటికి ప్రచారం చేస్తున్న స్థానిక సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్, మరియు గ్రామ అధ్యక్షుడు మొజంబిల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలిసి మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మదుకు మద్దతుగా ప్రచారం
రాష్ట్రంలో పదేళ్లు విధ్వంసం సృష్టించిన కేసీఆర్‌కు ఇటీవల శాసనసభ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ విమర్శించారు. ఓటమి తర్వాతనైనా కేసీఆర్‌లో మార్పువస్తుందని, రైతులకు క్షమాపణ చెప్పి ఓట్లు అడుగుతారని ఆశించామని కానీ, ఆయనలో మార్పు రాలేదని దుయ్యబట్టారు. సరికదా, ఈ ప్రభుత్వం పడిపోతుందంటున్నారని మండిపడ్డారు.ఈక్రమంలోనే కేంద్ర సర్కార్‌పై స్థానిక సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. లితెలంగాణకు రావాల్సిన ప్రాజెక్టులను మోదీ గుజరాత్‌కు తరలించారని ఆరోపించారు. ఆయన గుజరాత్‌కు మాత్రమే ప్రధానా? దేశం మొత్తానికా? అని నిలదీశారు. ఈ పదేళ్లలో తెలంగాణకు మోదీ గాడిదగుడ్డు మాత్రమే ఇచ్చారని మెదక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ విమర్శించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాణిక్యరెడ్డి,సిద్దిరాములు,డప్పు కుమార్,ఆకులస్వామి,నాగరాజ్, కొత్తగొల్లరాజు,సాకలస్వామి. దండు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బలరామ్ నాయక్ గారి విజయాన్ని కాంక్షిస్తూ ఇల్లందు నియోజకవర్గం లో జోరు గా ప్రచారం చేస్తున్న కోరం

సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి మే 8,మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ పోరిక బలరామ్ నాయక్ గారి విజయాన్ని కాంక్షిస్తూ ఇల్లందు నియోజకవర్గం, గార్ల మండల గార్ల పట్టణం లో పలు దుకాణాలలో గడప గడప తిరిగి, శనిగకుంట చెరువు ఉపాధి హామీ పనుల వద్ద కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం నాయకులతో కలిసి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఓట్లు అభ్యర్థిస్తు, కాంగ్రెస్ గ్యారంటీ లను వివరిస్తూ ప్రచారం చేశారు ఈ సందర్భంగా కనకయ్య ఈ నెల 13 న జరిగే లోకసభ ఎన్నికలలో కాంగ్రెస్ హస్తం గుర్తుకు ఓటు వేసి బలరాం నాయక్ ని గెలిపించాలి అని కోరారు

జడ్పీటీసి జాటోత్ ఝాన్సీలక్ష్మీ, ఎంపిపి బట్టు నాగరాజు,పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, సిపిఐ, సిపిఎం జిల్లా నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్, కందునూరి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు,అయా పార్టీల నాయకులు జి.వెంకటరెడ్డి, మాళోత్ వెంకట్ లాల్, భూక్యహరి,వి.పి.వెంకటేశ్వర్లు,ఐ.గోవింద్,బి.లోకేశ్వరావు,జె.వెంకన్న తదితరులు ఉన్నారు

దివ్యాంగులకు ఈటల రాజేందర్ భరోసా- కాంగ్రెస్,బీఆర్ఎస్ మాయమాటలు నమ్మొద్దు-

దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో మల్కాజిగిరి బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్

సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రంజిత్:మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపల్ వికలాంగుల కాలనీలో దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భౌతికంగా దివ్యాంగులు కానీ మానసికంగా దృఢత్వం కలిగిన వారిని వీరికి నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని బీజేపీతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని కుటుంబ పార్టీలను నమ్మవద్దని ఈటెల రాజేందర్ గారు కాలనీ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రధాని.. మోదీ అంటే పక్కా గ్యారెంటీ అని చెప్పారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒకటేనని ఈసారి బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు

వామపక్షాలు బలపరిచిన పోరిక బలరాం నాయక్ ను గెలిపించుకుందాం.

- దేశ సంపదను కొల్లగొట్టే బిజెపి ని ఓడిద్దాం,
- రేపాకుల శ్రీనివాస్, సిపిఎంజిల్లా కమిటీ సభ్యులు.
- భూక్యా దేవా నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు.

సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి మే 8, పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంటుకు వామపక్షాలు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్యా దేవా నాయక్ లు ప్రజలకు పిలుపునిచ్చారు, బుధవారం నాడు టేకులపల్లి లో సిపిఎం మండలస్థాయి జనరల్ బాడీ సమావేశం జరిగింది,

ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపి భారత దేశాన్ని రక్షించుకోవాలని కోరారు, బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాల పాలనలో దేశం అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పెరుగుదల, అశాంతి, అత్యాచారాలు విలయతాండవం చేస్తున్నాయని తెలిపారు, కార్పొరేట్లకు దేశ సంపదను కట్టబెడుతూ ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న బిజెపికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు, కాంగ్రెస్ గెలుపు కోసం సిపిఎం కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈసం నర్సింహారావు, మండల కమిటీ సభ్యులు కడుదుల వీరన్న,పూనెం స్వామి,కుంజ రమేష్, దినసరి వీరాస్వామి, పూనెం చంద్రశేఖర్, దొడ్డ సావిత్రి, గుమ్మడి ఎర్రయ్య, దనసరి సుదర్శన్,జోగ దశరథ్, ఈసం చుక్కమ్మ, రామకృష్ణ,బిజ్జ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గొంగిడి మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జర్నలిస్టులు.

సి కే న్యూస్ (సంపత్) మే 08:యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో బుధవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి గార్డెన్, లో డిసిసిబి చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా జర్నలిస్టులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో మచ్చ రమేష్ మేడి శ్రీను,మేడి స్వామి, పోతుగంటి సంపత్ కుమార్, గంగాధర్ శ్రవణ్ కుమార్ చింతకింది వెంకటేశ్వర్లు ఎలుగల స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో మోడీ భువనగిరిలో బూర నర్సయ్య గౌడ్ గెలవడం ఖాయం

సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :ఆత్మకూర్ ఎం భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ బిజెపి మండల పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో నేను ఎంపీగా ఉన్నప్పుడు భువనగిరి పార్లమెంట్ లో అనేక సంక్షేమ పథకాలు చేపట్టి దేశాన్ని ప్రగతి బాటలో నడిపిస్తున్న మోడీ మన జిల్లాకు ఎయిమ్స్ హాస్పటల్ మంజూరు చేయడం పాస్పోర్ట్ కేంద్రం ఏర్పాటు చేయడం కేంద్ర విశ్వవిద్యాలయం జాతీయ రహదారులు మత శిశు హాస్పిటల్ చేనేత కార్మికులకు ఆసుయంత్రాలు హ్యాండ్లూమ్ కేంద్రాలు ప్రధానమంత్రి కిసాన్ సన్మానిధి అనేక సంక్షేమ పథకాలు మంజూరు చేయడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల తో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చింది నాలుగు నెలల్లో వారి నిజస్వరూపం ప్రజలకు తెలిసింది.రైతురుణమాఫీ రైతుభరోసా లేదు నూతన వధూవరులకు లక్ష తులం బంగారం లేదు బీసీలకు సబ్ ప్లాన్ లేదు విద్యార్థి భృతి నిరుద్యోగ భృతి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే హక్కు లేదు.ప్రజలందరూ కూడా ఆలోచించి కమలం పువ్వు గుర్తుకు ఈసారి ఓటు వేసి భువనగిరి పార్లమెంట్ లో నన్ను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి అశోక్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి తవిటి రామిరెడ్డి రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ పడాల శ్రీనివాస్ బొట్టు అబ్బయ్య జిల్లా నాయకులు బొబ్బలి ఇంద్రారెడ్డి తడిసిన మల్లారెడ్డి బొట్టు కృష్ణ దయ్యాల కుమారస్వామి బండారు సత్యనారాయణ అనంతుల పాండురంగారెడ్డి ఆంజనేయులు మేడి సాగర్ నర్సింహా ఉదయ్ శెట్టిపల్లి కుమార్ లోడి వెంకటయ్య పరకాల రాంబాబు బబ్బూరు లింగస్వామి బబ్బూరి వీరస్వామి లోడి వెంకటయ్య పైల ప్రశాంత్ ఏలూరు పవన్ రెడ్డి గడ్డం స్వామి గాదగాని కృష్ణమూర్తి వినోద్ గణేష్ రెడ్డి మధు మహేష్ గణేష్ సాయి నరేష్ లోడి మణికంత్ తదితరులు పాల్గొన్నారు.

చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలి.

-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి

సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) మే 8: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో భువనగిరి ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు ప్రచారము నిర్వహించారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, స్థానిక శాసనసభ్యులు, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో మునుగోడు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అంశాల వారీగా అమలు చేస్తుందని ఓటర్లకు వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆకుల ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ మన నాయకుడు రాజగోపాల్ రెడ్డి మాటిచ్చారు కిరణ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, వారి నాయకత్వం లోనే నియోజక వర్గం, చౌటుప్పల్ పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలిపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, మాజీ ఎంపిటిసి కాసర్ల శ్రీనివాసరెడ్డి, ఊదరి వెంకటేష్ మహజన్ , బద్రి బాలరాజు, ఎర్ర వీరయ్య, ఊదరి ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ ఇంటింటా ప్రచారం...

సి కే న్యూస్ (సంపత్) మే 08: ఆలేరు పట్టణంలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం నాలుగో వార్డ్ గడపగడప ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పథకాల అంశాలతో గడప గడప ప్రచారంలో భాగంగా ప్రజలతో మమేకమై ప్రతి ఒక హామీని మా ప్రభుత్వం అమలు చేస్తుందని గ్యారంటీ పత్రాలను చూపిస్తూ ప్రజలకు అవగాహన చేశారు.ప్రతి ఒక అంశంలో ముందున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అత్యధిక మెజార్టీతో హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు భానూరి శేషగిరిరావు,బరిగే శ్రీనివాస్,ముదిగొండ శ్రీకాంత్, కౌన్సిలర్ శమంత రెడ్డి,ఉదయ్ గౌడ్, వంశీ,సిద్ధులు,రఘురాం తదితరులు పాల్గొన్నారు..

గుజ్జ గ్రామంలో భువనగిరి ఎంపీగా క్యామ మల్లేష్ ను గెలిపించాలని కోరుతూ గడపగడపకు ప్రచారం

- క్యామ మల్లేష్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేయాలి
- సింగల్ విండో డైరెక్టర్ ఎర్ర.శ్రీశైలం

సికె న్యూస్ నారాయణపురం మండల ప్రతినిధి(శ్రీనివాస్) మే 8:భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని గుజ్జ గ్రామం సింగిల్ విండో డైరెక్టర్ ఎర్ర శ్రీశైలం అన్నారు. నారాయణపురం మండలం గుజ్జ గ్రామంలో బుధవారం బిఆర్ఎస్ నాయకులు భువనగిరి ఎంపీగా క్యామ మల్లేశ్ ను గెలిపించాలని కోరుతూ గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్ర శ్రీశైలం మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి జరిగిందని అన్నారు. ప్రతి ఒక్క ఓటరుని చైతన్యపరిచి బిఆర్ఎస్ పార్టీకి అత్యధికంగా ఓట్లు వేయించి భువనగిరి ఎంపీ సీటు గెలిపించుకొని కెసిఆర్ కి కానుక ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త అంకిత బావంతో పనిచేయాలన్నారు. కొంతమంది నాయకులు స్వార్థంతో స్వప్రయోజనాల కోసం పార్టీ మారిన కార్యకర్తలు అధైర్య పడొద్దు అన్నారు. నేటి కార్యకర్తలు భవిష్యత్తులో నాయకులు అవుతారని, ప్రజా ప్రతినిధులు అవుతారని అందరికీపార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గంగాదేవి సత్తయ్య,బి ఆర్ ఎస్ వి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గుమ్మాల ప్రవీణ్, దోడ అంజిరెడ్డి, వస్కుల మల్లయ్య, వస్కుల ముత్యాలు,ఎర్ర నగేష్, ఏనుగుల చిరంజీవి,గడ్డం స్వామి, ఎర్ర శివకుమార్, ఎర్ర స్వామి ,వస్కుల పరమేష్ ,వస్కుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకే ప్రజల్లో ఎన్నికల పట్ల ఆత్మవిశ్వాసం కలిగేలా ఫ్లాగ్ మార్చ్

శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా పటిష్ట చర్యలు:ఎస్సై డి నాగరాజు

సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ : ఆత్మకూర్(ఎం) రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మండలంలో ఫ్లాగ్ మార్చ్ పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై డి నాగరాజు మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా వారిలో నమ్మకం భరోసా భద్రత కలిగేలా కేంద్ర సాయుధ బలగాలు పోలీసుల కవాతు నిర్వహించడం జరిగిందని తెలిపారు.అలాగే డబ్బు మద్యం ఇతర విలువైన వస్తువులు అక్రమ రవాణా అరికట్టేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారు ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి అని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు కేంద్ర సాయుధ బలగాల పోలీసులు పాల్గొన్నారు.

అవకాశవాద పార్టీలను ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించండి

తీగల సాగర్ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి

సి కే న్యూస్ (సంపత్) మే 08:ఆలేరు పట్టణంలోని కొలనుపాక రోడ్డు సంతోషిమాత గుడి ఆవరణలో బుధవారం రోజున ఇంటింటి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రానున్న పార్లమెంటు ఎన్నికల్లో డబ్బులు కులం మతం అడ్డుపెట్టుకొని వచ్చే అవకాశవాద పార్టీలను చిత్తుగా ఓడించి ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించే ఎండి జహంగీర్ ని నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి అని వారు ప్రజలను కోరారు.డప్పు కళాకారులు పాడుతూ ఎర్రజెండా ముద్దుబిడ్డ జహంగీర్ గెలవాలని వారు పాటలు పాడుతూ ఓటర్లను కలిసి ఓటు వేయమని అడిగారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు కిషోర్ ఆలేరు సిపిఎం టౌన్ కార్యదర్శి సభ్యులు మొరిగాడి చంద్రశేఖర్ మొరిగాడి రమేష్ డప్పు కళాకారుల బృందం తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఎవరు అధైర్య పడవద్దు:- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

సి కే న్యూస్ (సంపత్) మే 08:రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దఇబ్బందులు పడకుండా చూడాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అధికారులకు ఆదేశాలు ఇచ్చినారు.అలేరు నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఆకాల వర్షం వల్ల ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడిసిపోవడం చాలా బాధాకరమన్నారు.ఉదయం యాదాద్రి జిల్లా జాయింట్ కలెక్టర్ కు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఫోన్ చేసి మాట్లాడారు.మిల్లర్లు ఇబ్బందులు పెట్టకుండా చూడాలని,లారీలను కేంద్రాలకు పంపించి వడ్లు కొనుగోలు చేయాలన్నారు. రైతులకు ధైర్యం నింపి ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయి మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని ఆదేశించారు.

పోలింగ్ ప్రక్రియను నిశితంగా గమనించాలి..

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే

సి కే న్యూస్ (సంపత్) మే 08:పోలింగ్ ప్రక్రియను నిశితంగా గమనించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే మైక్రో అబ్జర్వర్లకు సూచించారు.బుధవారం నాడు కలెక్టరేటు సమావేశ మందిరంలో భువనగిరి పార్లమెంటుకు చెందిన 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన మైక్రోఅబ్జర్వర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ..సజావుగా పోలింగ్ జరిగేందుకు క్షేత్రస్థాయిలో పోలింగ్ ప్రక్రియను నిశితంగా గమనించాలని,జనరల్ అబ్జర్వరుకు సకాలంలో రిపోర్టులు సమర్పించాలని తెలియచేస్తూ పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు ఉన్నాయా లేదా పరిశీలించాలని,మాక్ పోల్,ఇవిఎం యంత్రాల సీల్, అభ్యర్థులకు సంబంధించిన పోలింగ్ ఏజెంట్ల వివరాలు, 17-%ూ% రిజిష్టర్ల నిర్వహణ, పోలింగ్ పూర్తయ్యేంత వరకు జరిగే ప్రక్రియపై నివేదికలు ఇవ్వాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా స్థాయి ట్రైనర్స్ నర్సింహ్మరెడ్డి, హరినాథరెడ్డి మైక్రో అబ్జర్వర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు.

గొంగిడి మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు...

సి కే న్యూస్ (సంపత్) మే 08:ఆలేరు పట్టణం కమలమ్మ జనార్దన్ గార్డెన్లో ఆలేరు పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ నాయకులు ఆలేరు అభివృద్ధి ప్రధాత ఉమ్మడి నల్గొండ జిల్లా సహకార సంఘాల బ్యాంక్ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసుకుని మహేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్,మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య,మొరిగాడి వెంకటేష్,మాజీ జడ్పిటిసి బోట్ల పరమేశ్వర్,పోరెడ్డి శ్రీనివాస్,కౌన్సిలర్లు జూకంటి శ్రీకాంత్,బేతి రాములు,రాయపురం నరసింహులు,చింతకింది మురళి,పత్తి వెంకటేష్,కర్రె అశోక్,దయ్యాల సంపత్,చింత కింది చంద్రకళ,మొరిగాడి ఇందిరా,యువజన విభాగం అధ్యక్షులు పూల శ్రావణ్,జింకల భరత్,బిజెని బాలరాజు,కొండ చంద్రారెడ్డి,సీస సత్తయ్యగట్టు రాజు,కోనాపురం నాగరాజు,నారాయణ సిద్ధులు తదితరులు పాల్గొన్నారు..

రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేద్దాం

- ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

సి కే న్యూస్ (సంపత్) మే 08:కేంద్రంలో నరేంద్ర మోడీ పాలనను గద్దె దించాలంటే ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేయాలని చామల కిరణ్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజార్టీ ఇచ్చి గెలిపించాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య కోరారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం లోని బొమ్మలరామారం మండలం తుర్కపల్లి రాజాపేట మండలాలలో బూత్ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు..ఈ సమావేశానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండలం రాజపేట మండలాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య గారు వారికి పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు.తుర్కపల్లి మండలంలోని కొండాపూర్ తాజా మాజీ సర్పంచ్ మల్లేష్, వీరారెడ్డిపల్లి తాజా మాజీ ఉపసర్పంచ్ గోపి మనోహర్ రెడ్డి,బొమ్మలరామారం సింగిల్ విండో వైస్ చైర్మన్ ఏనుగు కొండల్ రెడ్డి,పల్లెపడ్ గ్రామానికి చెందిన పత్తపురం మహేందర్,సంపత్,తిరుమలేష్, శ్రీరాములు ఉషన్ తదితరులు కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు.

స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలందరూ పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలి..జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టరు హనుమంతు కే.జెండగే

ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా వినియోగించుకోవాలి....డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర

సి కే న్యూస్ (సంపత్)మే 08:ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలందరూ పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలని, అందుకోసం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టరు హనుమంతు కే.జెండగే అన్నారు.బుధవారం నాడు రాయగిరిలో పోలీసు ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... ఈనెల 13న ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటును వినియోగించుకోవాలని, ప్రశాంతంగా, పారదర్శకంగా ఓటు వేసే ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలని, ఓటు వేయడం మన బాధ్యత అని, అలాంటి బాధ్యతను విస్మరించవద్దని కోరారు. ఎన్నికల కమీషన్ పోలింగ్ రోజున పోలింగ్ సమయం ఒక గంట అదనంగా పొడిగించడం జరిగిందని, ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 6.00 వరకు పోలింగ్ జరుగుతుందని, పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు కల్పించడం జరిగిందని, వృద్ధులు, దివ్యాంగులకు కోసం వీల్ చైర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, మెడికల్ కిట్లతో, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో, త్రాగునీరు, నీడ కోసం టెంట్లు, టాయ్లెట్స్ వసతులు కల్పించడం జరిగిందని తెలియచేస్తూ ప్రతి ఒక్కరూ ఓటింగ్ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర మాట్లాడుతూ.. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నదని, ఎవరైనా ప్రలోభాలకు గురిచేసినా, మద్యం, డబ్బులు,తదితర బహుమతులు ఇవ్వజూపినా,ఎన్నికల నిబంధనలను అతిక్రమించినా "సి" విజిల్ యాప్ ద్వారా, అలాగే 1950 ద్వారా ఫిర్యాదులు చేయాలని,అది తమ బాధ్యతగా గుర్తించాలని, ఎన్నికల ప్రక్రియలో భాగంగా ప్రతి స్థాయిలో పూర్తి బందోబస్తు ఏర్పాట్లు చేశామని,ఎలాంటి భయాలు లేకుండా ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా వినియోగించుకోవాలని కోరారు.కార్యక్రమలో రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, అడిషనల్ డిసిపి లక్ష్మినారాయణ, ఎసిపి రవికిరణ్ రెడ్డి, సిఐ ప్రభాకరరెడ్డి, %ూ% సంతోష్, సిఐఎస్ఎఫ్, ఏఆర్, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యం బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి జేడి శీలం.

సి కె న్యూస్ బాపట్ల జిల్లా ప్రతినిధి.రానున్న సార్వత్రిక ఎన్నికలలో తనతో పాటుగా చీరాల లో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్ నీ అఖండ మెజారిటీ తో గెలిపించాలని మాజీ కేంద్ర మంత్రి మరియు బాపట్ల పార్లమెంటు అభ్యర్థి జేడి శీలం బుధవారం చీరాలలో ర్యాలీ నిర్వహించి అనంతరం చీరాల లూథరన్ చర్చి నీ సందర్శించి ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు, జేడి శీలం మాట్లాడుతూ పేదలకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని గత కాంగ్రెస్ ప్రభుత్వంలో అందించిన ఇందిరమ్మ మరియు రాజీవ్ గాంధీ పేరుల పై పేదలకు అందిన పథకాలను గుర్తుకు తెచ్చారు ఈ నెల 13 వతరికున జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు పై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేడి శీలం తో పాటు కాంగ్రెస్ పార్టీ చీరాల నియోజక వర్గ యువజన అధ్యక్షులు పేర్లి బుజ్జి రాజు, బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేరిగ రమేష్, పులిపాటి బాబూరావు, చుండూరి వాసు, మల్లెల విజయ్, దార్ల శాస్త్రి సీనియర్ నాయకులు మంకెన మణి బాబు, రాంబాబు,జూలియన్,తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి

-మాజీ ఎం.ఎల్.ఏ గాదరి కిషోర్

సికే న్యూస్ అడ్డగూడూర్ ప్రతినిధి (రాజు)మే 08: అడ్డగూడూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారమే పరమవదిగా సాధ్యం కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. అభివృద్ధి గురించి మాట్లాడమంటే రేవంత్ రెడ్డి వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని, ఓటుకు నోటుకు దొంగ అయినటువంటి రేవంత్ రెడ్డి హుందాగా వ్యవహరించి కె సి ఆర్ కంటే గొప్ప పని చేసి చూపించు కానీ వ్యక్తిగత విమర్శలు తగదు అని అన్నారు ఇకనైనా వ్యక్తిగత విమర్శలు మానుకొని రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని సూచించారు రాహుల్ గాంధీ సంతకం ఫోర్జెరి చేసి పార్టీనుండి సస్పెండ్ చేసిన చామల కిరణ్ కుమార్ రెడ్డికి టికెట్ ఇవ్వడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఉద్యమకారుడు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి క్యామ మల్లేష్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపియాలని ఆయన పిలుపునిచ్చారు అనంతరం బి.ఆర్.ఎస్ యువజన నాయకులు బాబు మహాజన్ కు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి పి.ఏ.సి.ఎస్ ఛైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు మాజీ మార్కెట్ కమిటీ చిప్పలపల్లి మహేంద్ర నాథ్ మాజీ ఎం.పి.టి.సి పూలపెల్లి జనార్దన్ రెడ్డి టౌన్ అధ్యక్షులు నాగులపెల్లి దేవగిరి మండల కో ఆప్షన్ సభ్యులు అంథోని యువజన నాయకులు గూడెపు పరమేష్ బాలెంల బాబు మహాజన్ చిప్పలపల్లి నరేందర్ బుడిగే రఘు తదితరులు పాల్గొన్నారు

పిడుగు పాటుకు గేదె మృతి

సికే న్యూస్ అడ్డగూడూర్ ప్రతినిధి (రాజు) మే 08:అడ్డగూడూర్ మండల పరిధిలోని డి రేపాక గ్రామం లో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షంలో పిడుగు పడి ముక్కముల శ్రీశైలం కు చెందిన పడి గేదె మృతి చెందింది సూమరు 90000 విలువగల పాడి గేదె మృతిచేందడంతో రైతు కన్నీరు మున్నీరుగా విలపించాడు

చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు గడపగడపకు ప్రచారం..

సి కే న్యూస్ (సంపత్) మే 08:ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు ఆలేరు పట్టణం 187 బూత్ లో బుధవారం రోజున ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎం ఎస్ విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ కందగట్ల నరేందర్, మాజీ వార్డు మెంబర్ సుధాగని మణెమ్మ,అంగిడి ఆంజనేయులు, సుధా గాని సాగర్, శ్రీరాముల శ్రీనివాస్, జనగాం రమేష్, గాడి పల్లి రమేష్,అంబటి చంద్రమౌళి,వల్లపు గణేష్, పల్లె లక్ష్మి తదితరులు పాల్గొనడం జరిగింది

అక్రమ నగదు, మద్యం రవాణాను సమర్థవంతంగా అరికట్టాలి.

- ఇల్లందు సబ్ డివిజన్లోని అంతర్ జిల్లా చెక్పోస్టులను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.
- పోలింగ్ పూర్తయ్యే వరకు చెక్పోస్టుల వద్ద పనిచేసే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మే 08, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గం నందు ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా సరిహద్దు చెక్పోస్టులను తనిఖీ చేశారు. బొమ్మనపల్లి క్రాస్ రోడ్డు వద్ద, ఇల్లందు లలితాపురం చెక్ పోస్ట్ లను తనిఖీ చేసి సింగరేణి ఎయిడెడ్ హై స్కూల్ నందు స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా చెక్పోస్టుల వద్ద పనిచేసే అధికారులు మరియు సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు చేశారు.పోలింగ్ పూర్తయ్య వరకు అప్రమత్తంగా ఉంటూ ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా జరిగే నగదు మరియు మద్యం అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ మొత్తం సజావుగా జరిగేలా అధికారులు భాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. అనంతరం ఇల్లందు పోలీస్ స్టేషన్ కు చేరుకుని,పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ స్టేషన్లు,రూట్ మ్యాప్ ల వివరాలను అడిగి తెలుసుకున్నారు.జిల్లా ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఈ సందర్భంగా ఎస్పీ వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,సీఐ కరుణాకర్,ఎస్సి ఇన్స్పెక్టర్ నాగరాజు,ఎస్సై సందీప్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు ఉండాలి..

- జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్

సి కే న్యూస్ (సంపత్) మే 08పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు ఉండాలని,పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్ మండల అభివృద్ధి అధికారులకు, పంచాయితీ సెక్రటరీలకు సూచించారు.బుధవారం నాడు ఆయన ఆలేరు అసెంబ్లీ నియోజక వర్గానికి చెందిన ఎంపిడిఓలు, పంచాయితీ సెక్రటరీలతో మీటింగ్ హాలులో సమావేశమై పోలింగ్ కేంద్రాలలో చేపట్టే వసతులపై సమీక్షించారు.ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల మేరకు పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు ఉండాలని, పోలింగ్ సిబ్బందికి భోజన వసతి ఏర్పాట్లు కల్పించాలని, పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు.సమావేశంలో జిల్లా పరిషత్ సిఇఓ శోభారాణి, జిల్లా పంచాయితీ అధికారి సునంద పాల్గొన్నారు.